# వ్యాధి నిరోధక రక్షక కవచాలుగా టీకా ఔషధాలు

## (16 మార్చి 'జాతీయ టీకా దినం' సందర్భంగా)

16 మార్చి 1995న దేశవ్యాప్తంగా 'జోనస్ సాల్క్' కనుగొన్న పోలియో టీకాలను భారత చిన్నారులు అందరికీ ఉద్యమంగా అందించే 'ఓరల్ పల్స్ పోలియో డ్రైవ్' ప్రారంభమైంది. భారతదేశ ప్రజారోగ్య చరిత్రలో అత్యంత ప్రధానమైన మైలురాయికి గుర్తుగా ప్రతియేట 16 మార్చిన 'జాతీయ వ్యాక్సినేషన్ దినం (నేషనల్ వ్యాక్సినేషన్ లేదా ఇమ్యునైజేషన్ డే)'ను పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ టీకా దినం-2023 నినాదంగా 'అందరికీ అందుబాటులో టీకాలు (వ్యాక్సిన్ వర్క్ ఫర్ ఎవ్రీవన్)' అనబడే అంశాన్ని తీసుకొని, టీకాలకు భయపడే వారితో పాటు టీకాలను వ్యతిరేకించే వారిని కూడా టీకా పరిధిలోకి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### వ్యాక్సీన్లు దివ్య ఔషధాలు:

పలు ప్రమాదకర వ్యాధులను జీవితకాలం నిరోధించడానికి, ప్రజారోగ్య పరిరక్షణకు, ఆరోగ్య నియంత్రణకు, ప్రాణాలు కాపాడటానికి టీకాలే దివ్య ఔషధాలని ఐరాస - డబ్ల్యూహెచ్ఓ పిలుపునిస్తున్నది. టీకాలతో ఆరోగ్య, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు కూడా కలుగుతాయని, వ్యాధులు సోకకుండా నాటి నేటి వరకు భారతీయుల ఆరోగ్య కవచంగా నవజాత శిశువు నుండే వయోవృద్ధుల వరకు టీకాలు పలు రోగాల పట్ల వ్యాధినిరోధకశక్తిని పెంపొందించడం, జీవితకాలం వ్యాధులు సోకకుండా కట్టడి చేయడం చూస్తున్నాం. గత మూడేళ్లుగా ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్న కోవిడ్-19 వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా టీకాలు మానవ జాతికి వరాలుగా ఆవిష్కరించబడ్డాయి. 'టీకా పితామహుడి'గా పేరుగాంచిన 'ఎడ్వర్డ్ జెన్నర్' స్మాల్‌ఫాక్స్‌కు టీకా కనుగొన్నారు. 'లూయిస్ పాస్చర్' పరిశోధనల్లో కలరా, ఆన్‌త్రాక్స్ టీకాలు కనుగొనుటలో చురుకైన పాత్రను పోషించారు. ఇండియాలో 19వ శతాబ్దం నుంచి టీకాల ఆవిష్కరణలు జరుగుతున్నాయి.

### భారతంలో టీకాల ఉద్యమాలు:

1940లో పెద్ద ఎత్తున టీకాల ఉద్యమం మె?దలైంది. 1960లో యం.యం.ఆర్ (మీసిల్స్, మంప్స్, రుబెల్లా) టీకా, 1972లో ఏకంగా 'స్మాల్‌ఫాక్స్' నిర్మూలన చేయడం చూశాం. గత అర్ధశతాబ్దంగా ఇండియాలో ట్యూబర్క్యులోసిస్(టిబి) సోకకుండా బిసిజి (బాసిల్లే కాల్మెట్-గ్యురిన్) టీకాను తొలిసారి ప్రారంభించారు. టైఫాయిడ్-డిఫ్తీరియాలు రాకుండా 1978లో టీకాలను ప్రవేశ పెట్టారు. 'ప్రపంచ ఇమ్యునైజేషన్ డే'ను 10 నవంబర్‌న విశ్వ మానవాళి సమైక్యంగా నిర్వహించుకుంటున్నాం.

### 'మిషన్ ఇంద్రధనుష్' సార్వత్రిక టీకా ఉద్యమం:

1985లో దేశవ్యాప్తంగా 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (యూపిఐ)'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. పోలియో, టెటనస్, రుబెల్లా, మెనిన్‌జైటిన్, డిఫ్తీరియా, న్యుమోనియా, పెర్ట్యుసిస్, మీసిల్స్, మంప్స్, టిబి, హెపటైటిస్-బిలతో (5 ఏండ్ల లోపు పిల్లలకు) పాటు నేడు కరోనా లాంటి భయంకర వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయి. తక్షణావసరంగా 12 ఏండ్లు దాటిన పిల్లలకు కూడా కరోనా టీకాలు 16 మార్చి 2022 నుంచి అందుబాటులోకి వచ్చాయి. 'మిషన్ ఇంద్రధనుష్' గొడుగు కింద 2014 డిసెంబర్ నుంచి సార్వత్రిక టీకా పరిధిలోకి మహిళలు, పిల్లలను చేర్చి వ్యాక్సినేషన్ వసతులను ఇళ్ల వద్దనే వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా 2030 నాటికి టీకాల కొరతతో పిల్లల మరణాలను ఆసాంతం కట్టడి చేయడానికి ప్రణాళికలు వేస్తున్నారు. వ్యాక్సినేషన్‌తోనే రోగాలకు అడ్డుకట్ట వేయగలమని, టీకా పట్ల వ్యతిరేకంగా ఉన్న అమాయక జనులను కూడా టీకాల పరిధిలోని తేవడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. టీకాలు ప్రాణాలు కాపాడుతాయి, టీకా భయంతో తీసుకోని యెడల ప్రాణాపాయం కలగవచ్చని నేటి సమాజం ప్రచారం చేయాలి.

### ఇండియాలో ఉద్ధృతంగా కోవిడ్-19 టీకా ఉద్యమం:

2019 డిసెంబర్‌లో చైనా, వూహాన్ నగరంలో బయట పడిన బాంబు లాంటి కరోనా వైరస్ భారతదేశంలో 30 జనవరి 2020న తొలి కరోనా కేసు రూపంలో బయట పడింది. కరోనా అలల తీవ్రత, అధిక వైరస్ వ్యాప్తి రేటు, ఔషధాల కొరత, ఆసుపత్రుల్లో పడకల/వెంటిలేటర్ల/ఆక్సిజన్ సిలిండర్ల కొరత, వలసల వెతలు,విద్యాలయాల మూసివేత, లాక్‌డౌన్‌లతో ఆర్థిక సంక్షోభాలు, ఉద్యోగ ఉపాధుల కోతలు, ప్రగతిరథానికి బ్రేకులు, టీకాలకు వ్యతిరేకించే జనాలు, వైద్యఆరోగ్య లోసుగులు, రవాణ ఇక్కట్లు, గ్రామీణుల వ్యథలు, ప్రజాపంపిణీ వ్యవస్థల అవస్థలు, కోవిడ్-19 అనంతర రుగ్మతలు, టీకా కొరతలు లాంటి అనేక సమస్యలు ప్రపంచ మానవాళి మెడకు చుట్టుకున్నాయి. 16 జనవరి 2021న ప్రారంభమైన కోవిడ్-19 టీకా ఉద్యమం ద్వారా మార్చి 2023 నాటికి 2.2 బిలియన్ల డోసులు అందించారు. దేశంలో 95 శాతం 12 ఏండ్లు దాటిన ప్రజలకు కనీసం ఒక డోసు, 88 శాతం అర్హతగల ప్రజలకు రెండు డోసులు, 2.3 కోట్లకు పైగా ప్రజలకు బూస్టర్ డోసుల కోవిడ్-19 టీకాలు అందడం ఓ మహత్తర సాఫల్యతగా చెప్పవచ్చు. సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసిన కోవిషీల్డ్ టీకాలు, భారత్ బయోటెక్ తయారు చేసిన కోవాక్సిన్ టీకాలు, డా: రెడ్డి ల్యాబ్స్ తయారు చేసిన స్పుత్నిక్-వి కోవిడ్-19 టీకాలను దేశ ప్రజలు తీసుకున్నారని మనకు తెలుసు.

### చికిత్స కన్న నివారణే మిన్న:

వ్యాధుల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ, ఆర్థిక సామాజిక వెసులుబాటు లాంటి పలు ప్రధాన ప్రయోజనాలు కలిగిన టీకా ఉద్యమం విజయవంతం కావడానికి చేయూత ఇవ్వవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది. టీకాలను సకాలంలో తయారు చేసిన పరిశోధకులు, ఆవిష్కరించిన శాస్త్రవేత్తలు, అందిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది, సహకరించిన ప్రభుత్వ యంత్రాంగాలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు సమర్పించాల్సిన బాధ్యత ప్రజల మీద ఉన్నది. మన పిల్లలకు సకాలంలో అర్హతగల టీకాలను అందించాల్సిన కనీస కర్తవ్యం తల్లితండ్రులు, కుటుంబ పెద్దల మీద ఉన్నది. వ్యాధి సోకకుండా ముందే జాగ్రత్త పడదాం. 'చికిత్స కన్న నివారణ మిన్న' అని ప్రచారం చేద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# నేను బీజేపీతో పొత్తులో ఉంటే ముస్లింలు నాకు దూరం

## -వారికి ఇష్టం లేకపోతే నేను బీజేపీ దూరం
## -జనసేన అధినేత పవన్ కల్యాణ్

అమరావతి మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జనసేన-బీజేపీ పొత్తుపై చాలా రోజులుగా చిత్రవిచిత్రాలుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ రూమర్స్‌పై ఆవిర్భావ సభా వేదికగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. 'నేను బీజేపీతో పొత్తులో ఉంటే ముస్లింలు నాకు దూరం అవుతారని కొందరు అంటున్నారు. వారికి ఇష్టం లేకపోతే నేను బీజేపీ దూరంగా జరుగుతాను. పొత్తులో ఉంటే మాత్రం.. ఎక్కడైనా మైనార్టీలపై దాడి జరిగితే చూస్తూ ఊరుకోను. వెంటనే పొత్తు నుంచి బయటకువస్తానని మాట ఇస్తున్నా. మళ్లీ చెబుతున్నా ముస్లింలపై ఎవరు దాడులు చేసినా సరే ఊరుకునేది లేదు.. తాట తీస్తాను' అని పవన్ తేల్చిచెప్పారు. ముస్లీం సమాజానికి ఏపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని సేనాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### యువతకు కీలక సూచన..!

'నేను ఎక్కడికెళ్లినా జనం మార్పు కోరుకుంటున్నారు. ఏపీలో ఎస్సీ, ఎస్టీలు సంఖ్యాబలం ఉన్నా.. దేహీ అనే పరిస్థితి ఉంది. ఇది వారి తప్పు కాదు అనైక్యతే సమస్య. నాకు అధికారం ఇస్తే మీ నేతలు పనిచేసేలా చేస్తాను. అగ్రవర్ణ పేదలు అండగా ఉంటే కుల, మతాలకు అతీతంగా నేను అండగా ఉంటాను. మాకు ఏం చేస్తారని యువత కులనాయకులను నిలదీసే పరిస్థితి రావాలి. ఇంత అవినీతి జరుగుతుంటే యువతలో ఆవేశం ఎందుకు రాదు. యువతలో పరివర్తన రాకపోతే దేశం మారేది ఎప్పుడు..? ప్రభుత్వం కులాలను విడదీసే ప్రయత్నం చేస్తోంది. ఎప్పటికైనా సరే జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రజలు అభిమానం కోసం అర్ధాకలితో ఉంటాను' అని ఏపీ ప్రజానీకానికి, జనసేన కార్యకర్తలకు పవన్ భరోసా కల్పించారు.

### బలిపశువును కాను..!

'జనసేన ఒంటరిగా వెళ్లేందుకు కూడా భయపడదు. డేటా తెప్పించుకోవాలి, విశ్లేషించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలి. బీజేపీతో పొత్తు పెట్టుకుని ఉంటే.. టీడీపీ కంటే ఎదిగిపోయే వాళ్లం. విశాఖ స్టీల్‌పై భావోద్వేగంగా మాట్లాడాను. ఆంధ్రా అంతా బంద్ జరిగితే కేంద్రం ఎందుకు దిగిరాదు. అందరూ కలిసిరాకపోతే నేనేం చేయగలను. జనసేన, బీజేపీ కలిసి నేను అనుకున్నట్లుగా ముందుకు వెళ్లలేదు. అలా వెళ్లి ఉంటుంటే టీడీపీ అనేది వచ్చేది కాదు. టీడీపీపై ఎక్స్‌ట్రా ప్రేమ లేదు, గౌరవం ఉంది. ఆంధ్రా వాళ్ల ఓట్లు కావాలి, ఆంధ్రా వాళ్ళు పోటీచేయకూడదా?. నేను బలి పశువును కాదల్చుకోలేదు. ఈసారి ప్రయోగాలు చేయను. పవన్‌కళ్యాణ్ నహా అందరూ అసెంబ్లీలో.. అడుగుపెట్టే విధంగా రాజకీయం ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన సంతకం ఉంటుంది. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను' అని మరోసారి పవన్ తేల్చిచెప్పారు.

### కులం పెత్తనం పోవాలి..!

'వైసీపీ కుల కార్పొరేషన్‌లు ప్రారంభించింది. ఏపీలో ఒక కులం పెత్తనం పోవాలి.

ప్రతి కులం రిజర్వేషన్‌లు కావాలని అంటోంది. కులాల పెత్తనం ఆగిపోవాలి.

అగ్రకులంలో ఉన్న పేదల గురించి డబ్బులతో మీ గుండెల్లో స్థానం సంపాదించగలనా?. డబ్బులకు ఆశపడే వ్యక్తిని కాను. నేను ఏ కులానికి వ్యతిరేకం కాదు. మంత్రులకు ఎన్నికల్లో ఖర్చు పెట్టేందుకైతే డబ్బులుంటాయి.

కానీ పేదలకు ఇవ్వడానికి మాత్రం ఉండవా?. డబ్బులతో కొనగలరా.. నేను అమ్ముడుపోతానా..?. సినిమాకు నేను రోజుకు రెండు కోట్లు తీసుకుంటాను. అమ్ముడుపోతాను అంటే చెప్పుతో కొడతాను. నేను డబ్బులకు ఆశపడే వ్యక్తిని కాదు. కావాలంటే నేనే డబ్బులిస్తా. డబ్బులతో మీ గుండెల్లో స్థానం సంపాదించగలనా?. డబ్బులకు ఆశపడే వ్యక్తిని కాను' అని పవన్ తేల్చి చెప్పారు.

# బిజెపి -టిడిపిల మధ్య పొత్తు పొడిచేనా?

న్యూఢిల్లీ మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా) చేసిన తాజా ట్వీట్ అనేక ఆసక్తికర పరిణామాలకు నాంది కానుందా? అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. పోర్టుబ్లెయిర్ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లోబీజేపీ-టీడీపీ పొత్తుతో సమైక్యంగా విజయం సాధించడం హర్షణీయమంటూ ఆయన ట్వీట్ చేశారు. బీజేపీ-టీడీపీ కూటమికి అభినందనలు తెలియజేశారు. పోర్ట్?బ్లెయిర్ ప్రజల కోసం చేసిన కృషి, అంకితభావం ఫలించాయని, ప్రధానిపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని నడ్డా ట్వీట్‌లో తెలిపారు. పోర్ట్?బ్లెయిర్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్?పర్సన్?గా టీడీపీ అభ్యర్థి ఎస్. సెల్వీ ఎన్నికయ్యారు. మండలి చైర్మన్ ఎన్నికల్లో టీడీపీకి 14 ఓట్లు రాగా.. ప్రత్యర్థికి 10 ఓట్లు వచ్చాయి. తెలుగు రాష్ట్రాలను దాటి బయట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్?గా సెల్వీ ఎన్నికతో టీడీపీలో ఆనందం వెల్లివిరుస్తోంది. టీడీపీ అధినేత చంద్రబాబుకు అండమాన్ నికోబార్ టీడీపీ అధ్యక్షుడు ఎన్.మాణిక్యారావు యాదవ్ లేఖ రాశారు.తెలుగుదేశం, బీజేపీ పొత్తులో భాగంగా సెల్వీ ఎన్నికయ్యారు. మొదటి మూడేళ్లు బీజేపీ అభ్యర్థి మున్సిపల్ చైర్మన్?గా ఎన్నికవగా, పదవీకాలం పూర్తి కావడంతో చివరి రెండేళ్లకు టీడీపీ అభ్యర్థి సెల్వీని టీడీపీ, బీజేపీ సభ్యులు చైర్మన్?గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అండమాన్ నికోబార్ ఐల్యాండ్ టీడీపీ యూనిట్?కు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్?పర్సన్ సెల్వీకి చంద్రబాబు అభినందనలు తెలిపారు.

# ఎల్అండ్‌టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈల్డ్ ప్లస్ ఎఎ ద్వారా కొనుగోలు చేయడానికి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 16:ఎల్అండ్‌టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (ఎల్అండ్‌టి ఐడిపిఎల్) మరియు కుడ్గి ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ (కెటిఆల్)కు చెందిన 100% ఈక్విటీ షేర్ క్యాపిటల్‌ను ఎపిక్ కన్సెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈసిపిఎల్) మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈల్డ్ ప్లస్ ఎఎ (ఐవైపిఎఎ) కొనుగోలు చేయడానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పోటీ చట్టం, 2002లోని సెక్షన్ 31(1) ప్రకారం ఆమోదం తెలిపింది.

ఈసిపిఎల్ వరుసగా లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ మరియు సిపిపిఐబి ఇండియా ప్రైవేట్ హోల్డింగ్స్ ఇంక్ నుండి ఎల్‌డటీ ఐడిపిఎల్ యొక్క 51% మరియు 49% ఈక్విటీ షేర్ క్యాపిటల్; మరియు

ఐవైపి ఎఎ ద్వారా కెటిఎల్‌కు చెందిన 100% ఈక్విటీ షేర్ క్యాపిటల్ (అనగా ఎల్‌డటి ఐడిపిఎల్ యొక్క పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ).

ఈసిపిఎల్ ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మరియు పూర్తిగా ఐవైపి ఎఎ యాజమాన్యంలో ఉంది. ఈసిపిఎల్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అందించడం, అభివృద్ధి చేయడం, స్వంతం చేసుకోవడం, నిర్వహించడం, నిర్దేశించడం, అమలు చేయడం, మెరుగుపరచడం, నిర్మించడం, మరమ్మతులు చేయడం, పని చేయడం, నిర్వహణ, నియంత్రణ మరియు బదిలీ చేయడాన్ని ప్రతిపాదిస్తుంది.

ఐవైపి ఎఎ అనేది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈల్డ్ పథకం. ఇది ఇండియన్ ట్రస్ట్‌ల చట్టం, 1882 ప్రకారం మార్చలేని మరియు నిర్ణీత సహకార పెట్టుబడి ట్రస్ట్ మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ('సెబి')లో ఒక కేటగిరీ ఎ - ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ కింద సెబి (ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు) నిబంధనలు, 2012 ('ఏఐఎఫ్ నిబంధనలు') నమోదు చేయబడింది. ఏఐఎఫ్ నిబంధనలకు అనుగుణంగా భారతదేశంలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆస్తులలో పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలిక నగదు ప్రవాహాలు మరియు వృద్ధి ఆధారంగా పెట్టుబడిదారులకు రాబడిని పొందే అవకాశాన్ని అందించడం మరియు ప్రత్యేక ప్రయోజన వాహనాలు లేదా కంపెనీలు లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల యూనిట్లు లేదా మరేదైనా ఇతర నిర్మాణాలలో పెట్టుబడి పెట్టడం ఐవైపి ఎఎ లక్ష్యంగా పెట్టుకుంది.

ఎల్‌డటి ఐడిపిఎల్ తన అనుబంధ సంస్థల ద్వారా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ మరియు నిర్వహణ వ్యాపారంలో పాల్గొంటుంది. అనుబంధ సంస్థలు డిజైన్-బిల్డ్-ఫైనాన్స్-ఆపరేట్ కింద మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ మరియు నిర్వహణ కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా/రాష్ట్ర అధికారులతో మరియు/లేదా విద్యుత్ సరఫరా ఉత్పత్తి/ప్రసారం/పంపిణీ సంస్థలతో ట్రాన్స్‌మిషన్ సర్వీస్ ఒప్పందాన్ని కుదుర్చుకుంటాయి. బదిలీ / బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్ఫర్/ బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్ఫర్ యాన్యుటీ / బిల్డ్-ఆపరేట్-ఓన్-మెయింటెయిన్ మోడ్, రాయితీ / అగ్రిమెంట్ వ్యవధి 15 నుండి 35 సంవత్సరాల వరకు ఉంటుంది.

# ప్రశ్నాపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ టి ఎస్ పి ఎస్సి చైర్మన్ రాజీనామా

## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగుడాల సుధాకర్ ముదిరాజ్ డిమాండ్

హైదరాబాద్ మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో నైతిక బాధ్యత వహిస్తూ టి ఎస్ పి ఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డి రాజీనామా చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగుడాల సుధాకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది తెలంగాణ నిరుద్యోగుల, యువకుల, విద్యార్థుల జీవితాలకు ముడిపడినటువంటి ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షా పత్రాలు లీక్ కావడానికు పూర్తి భాద్యత ప్రభుత్వానిదే నన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకూడదన్న దృక్పథంతో ప్రశ్నాపత్రాలను లీకేజీ ప్రభుత్వమే లీకేజీ చేసిందని ఆయన ఆరోపించారు. 2014 లో దాదాపొ 2 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉండగా కొత్తగా ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా పై ఖాళీలు భర్తీ చేయకుండా ఎన్నికల సంవత్సరమైనా ఈ సంవత్సరంలో 66 వేల పోస్టులకు అనుమతించి అందులోనూ ఉన్నత ఉద్యోగ పోస్టులను తమ వారికే వచ్చే విధంగా పరిమితి లీకేజీలకు అనుమతించిందని ఆయన ఆరోపించారు. ఈ వివాదాన్ని సంబంధిత కార్యాలను మాత్రమే పరిమితం చేస్తూ స్కాం ప్రభావం తమపై పడకుండా ప్రభుత్వం జాగ్రత్తపడిందని పేర్కొన్నారు. లేకపోతే టి ఎస్ పి ఎస్సి చైర్మన్, సెక్రటరీ నియంత్రణలో పేపర్ నియంత్రణ ఉంటుందని కానీ వారికి తెలియకుండా పేపర్ లీకేజీ ఎలా జరుగుతుందని సుధాకర్ ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రత్యక్ష దోశలతో పాటు అందుకు కారణమైన వారిని కూడా విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈక్రమం లో క్రమంలో నియామకాలు వాయిదా పడకుండా చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు

# పరీక్షా పేపర్స్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చలగాటం

## - బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి నల్లమేకల విజయ

నల్లగొండ మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వైపు ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి యువత విద్యా దీక్షలు చేపడుతుంటే పరీక్షా పేపర్స్ లీక్ చేసి ప్రభుత్వం విద్యార్థులు జీవితాలతో చలగాటమాడుతుందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి నల్లమేకల విజయ విమర్శించించారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో నైతిక బాధ్యత వహిస్తూ టి ఎస్ పి ఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డిని వెంటనే పదవినుండి తొలిగించాలని విజయ డిమాండ్ చేసారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది తెలంగాణ నిరుద్యోగుల, యువకుల, విద్యార్థుల జీవితాలకు ముడిపడినటువంటి ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షా పత్రాలు లీక్ కావడానికి పూర్తి భాద్యత ప్రభుత్వానిదే నన్నారు. రాత్రింభవళు కష్టపడుతూ యువత పుస్తకాల పురుగుగా మారుతోంది.. కానీ కొందరు అక్రమార్కుల చేష్టలతో వారిలో నిరాశ నిస్ప్రృహాలు నెలకొంటున్నాయి. ఉద్యోగాల భర్తీలో వరుసగా తప్పులు జరుగుతుండడంతో వారిలో ఆందోళన మొదలైంది. చిన్న చిన్న ఉద్యోగాల్లో అక్రమాలు జరిగినా టీఎస్ పీఎస్ సీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా ఉంటుందనే భావన ఇన్నాళ్లు ఉండేది. కానీ గత ఎనిమిదేళ్లుగా ఈ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షల్లో లోపాలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. అవి ఎగ్జామ్ పేపర్ లీకయ్యే వరకు దారి తీశాయి. అయితే మొదటి లోపాన్ని గుర్తించినప్పుడే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అంటున్నారు. 2015లో సింగరేణి ఉద్యోగాల భర్తీ నుంచి నేటి ఏఈ ఎగ్జామ్ వరకు టీఎస్ పీఎస్ సీ పై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అక్రమాలు బయటపడ్డాయి. కానీ ప్రభుత్వ చర్యలు తీసుకోక పోవడం తో అక్రమార్కుల అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని నల్లమేకల విజయ ఆందోళన వ్యక్తం చేసారు.

# పొంగులేటి వర్సెస్ సండ్ర..

## పేలుతున్న పొలిటికల్ పంచ్‌లు

ఖమ్మం మార్చ్ 15 (ఎక్స్ పారేస్ స్నేవ్ స్);పొంగులేటి సుధాకర్రెడ్డి. బీఆర్ ఎస్ నుంచి కొంతకాలంగా దూరంగా ఉంటున్న ఆయన.. ఆ పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు. ప్రస్తుతానికి పొంగులేటి ఏ పార్టీలో చేరతారనేది క్లారిటీ లేకపోయినా.. షర్మిల మాత్రం తమ పార్టీలో చేరతారని.. 'అన్న' చెప్పారు అని ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేశారు. ఇదిలావుంటే.. పొంగులేటి దూకుడుకు బీఆర్ ఎస్ నాయకులు కూడా అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.. పొంగులేటిపై విమర్శలు చేశారు. పొంగులేటి పార్టీని ముంచేశారని.. కేసీఆర్ ఆయనను నమ్మితే.. ఆయన పార్టీకి ద్రోహం చేశారని వ్యాఖ్యానించారు. దీంతో ఈ వ్యాఖ్యలు కాక రేపాయి. ఇదంతా తన ఎదుగుదలను జీర్ణించుకోలేక బీఆర్ ఎస్ అధిష్టానం చేయించిందని మీడియాకు స్వయంగా పొంగులేటి చెప్పుకొచ్చారు.అయితే.. ఇది పెద్దగా ప్రచారంలోకి రాలేదు. సండ్ర చేసిన వ్యాఖ్యలే హైలెట్ అయ్యాయి. దీంతో తన ఇమేజ్ను కాపాడుకునేందుకు పొంగులేటి ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే తన అనుచరులు కొందరిని రంగంలోకి దింపారు. వారితో సండ్ర వెంకట వీరయ్య సహా.. బీఆర్ ఎస్పై తీవ్ర విమర్శలు చేయించారనే టాక్ నడుస్తోంది. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి సహా మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబులు మీడియా ముందుకు వచ్చి.. బీఆర్ ఎస్ కు భారీ కౌంటర్లే ఇచ్చారు. 'అన్న చిటికేస్తే మాస్' అన్నట్టుగా.. పొంగులేటి కన్నెర్ర చేస్తే.. మీరంతా మాడి మసైపోతారని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. పొంగులేటి నిర్వహించిన సత్తుపల్లి ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్ అయిందని అందుకే ఎమ్మెల్యే సండ్రకు నిద్రపట్టడం లేదని వారు వ్యాఖ్యానించారు. వెన్నుపోటు రాజకీయాలు సండ్రకు తెలిసినంతగా పొంగులేటికి తెలియని అన్నారు.

త్వరలోనే సండ్ర అక్రమాల చిట్టాను బయట పెడతామని పొంగులేటి అనుచరులు హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో పొంగులేటి సునామీ లో బీఆర్ఎస్ పార్టీ కొట్టుకుపోతుందని కూడా వ్యాఖ్యానించడం గమనార్హం. మొత్తానికి పొంగులేటి వర్సెస్ సండ్ర రాజకీయం సరికొత్త మలుపులు తిరుగుతోంది.

# బిజినెస్ ఉమెన్ ఎక్స్‌పో 2023లో అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరాన్ని జరుపుకున్న ఎన్ఎండిసి

న్యూఢిల్లీ, మార్చి 16:మిల్లెట్‌లను ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన బిజినెస్ ఉమెన్ ఎక్స్‌పో 2023లో ఎన్ఎండిసి సూపర్‌ఫుడ్‌ను పంపిణీ చేసింది. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరం 2023 నేపథ్యంలో మహిళా పారిశ్రామికవేత్తలను మిల్లెట్ వ్యాపారాలను నిర్మించడానికి మరియు దేశ ఆహార భద్రతకు దోహదపడేలా ఎన్ఎండిసి ప్రేరేపించింది. కంపెనీ తరపున శ్రీ కె ప్రవీణ్ కుమార్, ఈడి (పర్సనల్ అండ్ లా) మరియు సిజిఎం (పర్సనల్) శ్రీ కె మోహన్ మిల్లెట్‌లను పంపిణీ చేశారు. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం దాని ప్రయోజనాలపై కార్యక్రమంలో పాల్గొన్న వారితో సంభాషించారు.

భారత ప్రభుత్వం పిలుపు మేరకు 2023ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది. ఈ క్రమంలో మిల్లెట్ల వినియోగాన్ని పెంచే ప్రయత్నంలో ఎన్ఎండిసి ఇటీవల ఐఐఎంఆర్ గుర్తింపు పొందిన హైదరాబాద్‌కు చెందిన అహోబిలం ఫుడ్స్‌ను స్మార్ట్ ఫుడ్‌గా - మిల్లెట్స్‌పై సెషన్‌ను నిర్వహించడానికి ఆహ్వానించింది. సెషన్ తరువాత మిల్లెట్ లంచ్ జరిగింది. సిపిఎస్ఈ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అవగాహన కల్పించడానికి వాటాదారులతో నిమగ్నమై ఉంది. ప్రజా ప్రాముఖ్యత ఉన్న ప్లాట్‌ఫారమ్‌లలో మిల్లెట్‌లను పంపిణీ చేస్తోంది.

# 100 మంది దివ్యాంగులకు నైపుణ్యా శిక్షణను అందజేస్తున్న ఆర్ఐఎన్ఎల్

న్యూఢిల్లీ, మార్చి 16:దివ్యాంగులకు (వివిధ వికలాంగులు) సాధికారత కల్పించడంతోపాటు వారికి జీవనోపాధి కల్పించేందుకు ఆర్ఐఎన్ఎల్ విశాఖపట్నంలోని 100 మంది లబ్ధిదారులకు నైపుణ్యాబివృద్ధి శిక్షణను అందించింది. ఆర్ఐఎన్ఎల్ కార్పొరేట్ సామాజిక బాధ్యత చొరవలో భాగంగా ట్రైనీలకు జన్ శిక్షణ సంస్థాన్ (స్కిల్ డెవలప్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో) మద్దతుతో అవసరమైన నైపుణ్యాలను అందించడానికి ఆర్ఐఎన్ఎల్ రూ. 4.95 లక్షలు ఖర్చు చేసింది. ఉదాత్త ప్రయత్నంలో భాగంగా విశాఖపట్నంలోని శ్రేయ ఫౌండేషన్, సుజాత నగర్, సన్‌ఫ్లవర్ స్పెషల్ స్కూల్, పెదవాల్తేర్, లెబెన్‌షీల్ఫ్, ఎంవిపి కాలనీలో గల 3 శిక్షణా కేంద్రాలలో 100 మంది దివ్యాంగు లకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా మంగళవారం వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

ర్ఐఎన్ఎల్‌కు చెందిన శ్రీ ఎ అశోక్, జిఎం (సిఎస్ఆర్) మరియు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) అధికారులు సర్టిఫికేట్‌లను అందించారు. లబ్ధిదారులకు ప్రయోజనం కలిగించేందుకు సంబంధిత డే కేర్ శిక్షణా కేంద్రాలలో టైలరింగ్, ఇంటి అవసరాలైన అగర్బత్తీలు, కొవ్వొత్తుల తయారీ, ఫినైల్ తయారీ మరియు డిటర్జెంట్ తయారీ వంటి వివిధ నైపుణ్యాలలో జెఎస్ఎస్ (జన్ శిక్షన్ సంస్థాన్) నుండి ప్రత్యేక శిక్షకుల ద్వారా ఆర్ఐఎన్ఎల్ నైపుణ్య శిక్షణను అందించింది. టైలరింగ్‌లో శిక్షణ వ్యవధి 3 నెలలు మరియు గృహావసరాల తయారీలో శిక్షణ 2 నెలలు.

# కేటీఆర్‌కు రేవంత్ ఓపెన్ ఛాలెంజ్..



బోధన్, మార్చి 16:మంత్రి కేటీఆర్ కు టీపీసీసీ రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. టైం, డేట్ కేటీఆర్ ఖరారు చేయాలని, ప్రజల మధ్య తేల్చుకుందాం రేవంత్ అన్నారు. కేటీఆర్ ఎక్కడ చెబితే అక్కడ చర్చకు నేను రెడీ అంటూ ఛాలెంజ్ చేశారు. . హథ్ సే హథ్ జోడో యాత్ర లో బాగంగా నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ లో పర్యటించిన ఆయన ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజ్ ను సందర్శించారు. అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ, వందల టిఎంసి లో నీరు సముద్రంలో కలుస్తున్నందున ఇది గమనించి హైదరాబాద్ కు తాగునీరు, రంగారెడ్డి వరకు సాగునీరు ఎత్తిపోతల పథకం ద్వారా వైఎస్ ఆర్ 2008 లో 38 వేల కోట్ల రూపాయల తో 16 లక్షల ఎకరాలకు సాగునీరు జలయజ్ఞం ద్వారా అందించాలనే ప్రధాన లక్ష్యం లో భాగంగా నిజామాబాద్ జిల్లా లో కాళేశ్వరం 20,21,22 ప్యాకేజీ పనులు ప్రారంభించారన్నారు.. వాటినే కమిషన్ లు వచ్చే విదంగా రిడిజైన చేస్తున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులేవన్నారు. ఈ ప్యాకేజీ పనులు కాంగ్రెస్ హయాంలో లోనే 70 శాతం పూర్తి కాగా మిగిలిన పనులు అలాగే ఉన్నాయన్నారు..సిరిసిల్ల లో కొడుకు మంత్రి, ఇక్కడ ఎంఎల్సి కవిత కుటుంబం కలిసి కీలక పైసలచ్చే శాఖలు మీ వద్ద ఉంచుకొని దోపిడి కి పాల్పడుతున్నారు.కొత్త సంవత్సరం కొత్త గా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వేంటనే మిగిలిన పథకాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన స్పష్టం గా వివరించారు. అలాగే కవితపై ఈడీ విచారణ బీజేపీ, బీఆర్ఎస్ నాటకం అంటూ రేవంత్ విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీ ది మిత్రభేదమంటూ మండిపడ్డారు. కవిత విషయంలో మీడియా హడావిడే ఎక్కువగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఈడీ విచారణ సాధారణ విషయమే అంటూ కొట్టిపారేశారు. విచారణను కవిత ఎదుర్కోవాలన్నారు. సోనియాను ఈడీ విచారణ సమయంలో కవిత, కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదంటూ ప్రశ్నించారు. వాటాల పంపకంలో తేడా వల్లే చిల్లర పంచాయతీ అంటూ సంచలన వ్యాఖ్యాలు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, అంజన్ యాదవ్, మహేష్ కుమార్ గౌడ్, తాహెర్ బిన్ హందాన్, బిళ్ళ రాంమోహన్, కేశవ్ వేణు, గంగాధర్ గౌడ్, గైని పోచయ్య, రాధ కిషన్ గౌడ్ ,నీరడి సాయిలు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న జెడి యు రాష్ట్ర సమావేశం

విజయనగరం మార్చి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మార్చ్ 28 న జనతాదళ్ యు రాష్ట్ర మహాసభను విజయనగరం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జెడియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుడు తెలిపారు విజయనగరంలోని వాసవి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు బోరగాపు రాజేశ్వర రావు అధ్యక్షత జరిగే ఈ సమావేశానికి కేంద్రం నుంచి ఇద్దరు ఎంపీలుహాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం లో రానున్న ఎన్నికల ద్రుష్ట్యా రాష్ట్రము లో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, జిల్లా బాడిలా నియామకం మొదలగు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ సభకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కరణం తిరుపతి నాయుడు,కార్యదర్శులు కే రమణ, జనార్ధన, మల్లికార్జున్ రెడ్డి లతో పాటు ఆయ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు హాజరవుతున్నట్లు తిరుపతి నాయుడు తెలిపారు

# ఏపీ అసెంబ్లీలో వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిపై సస్పెన్షన్ వేటు..

## -ఆయనతో పాటు12 మంది టీడీపీ ఎమ్మెల్యేలు కూడా సస్పెండ్

అమరావతి మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీ అసెంబ్లీలో వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పై సస్పెన్షన్ వేటు పడింది. కోటంరెడ్డితో పాటు 12 మంది టీడీపీ ఎమ్మెల్యేలు కూడా సస్పెండ్ అయ్యారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పయ్యావుల కేశవ్ నిమ్మల రామానాయుడు ను ఈ సెషన్ మొత్తం సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. అలాగే మిగిలిన సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. హౌస్‌ను మిస్ లీడ్ చేసినందుకు, సభా కార్యకలాపాలకు పదే పదే అడ్డుతగిలినందుకు సస్పెండ్ చేస్తున్నామని స్పీకర్ తెలిపారు. దీంతో స్పీకర్‌కు వ్యతిరేకంగా టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు.

అంతకుముందు కేవలం ఇద్దరు టీడీపీ సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడును మాత్రమే స్పీకర్ సస్పెండ్ చేశారు. గవర్నర్ రిసీవింగ్ అంశంపై సభలో చర్చ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనకు అవకాశం కల్పించాలని పదే పదే అడిగారు. సుమారు 40 నిమిషాలకు పైగా సభలో అధికారపార్టీ మంత్రులు, సభ్యులు మాట్లాడుతున్న సమయంలో పయ్యావుల అడ్డుతగిలారు. ఈ క్రమంలో పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదన లేకుండా తమరెలా సస్పెండ్ చేస్తారని టీడీపీ సభ్యులు ప్రశ్నించారు. దీంతో అప్పటికప్పుడు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మరలా వీరిద్దరిని సస్పెండ్ చేయాలని స్పీకర్‌కు వినతి చేశారు. అప్పుడు స్పీకర్ మరోసారి ఇద్దరు టీడీపీ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. సస్పెండ్ అయిన వారు సభ నుంచి బయటకు వెళ్లాలని కోరినప్పటికీ టీడీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. దీంతో టీడీపీ సభ్యులు మొత్తాన్ని సస్పెండ్ చేస్తేనే వెళతామని అంటున్నారని... వీరి మొత్తాన్ని సస్పెండ్ చేస్తే తప్ప సభను జరగనివ్వరని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. టీడీపీ సభ్యులను అందరిని సస్పెండ్ చేయాలని మరో మంత్రి దాడిశెట్టి రాజా స్పీ12 మంది సస్పెండ్...

సభ్యులకు ఎంత సమయం ఇచ్చినా వితండవాదం చేస్తుడటంతో టీడీపీ సభ్యులు 12 మందిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. టీడీపీ సభ్యులు నిమ్మల రామానాయుడు, బెందాళం అశోక్, అచ్చెన్నాయుడు, ఆదిరెడ్డి భవని, చినరాజప్ప, గణబాబు, పయ్యవుల కేశవ్, గద్దె రామ్మోహన్, రామరాజు, ఏలూరి సంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, రవికుమార్‌లు సస్పెండ్ అయ్యారు.

**పోడియం వద్దకు కోటంరెడ్డి.. మంత్రుల ఆగ్రహం**

వీరితో పాటు వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై కూడా సస్పెన్షన్ వేటు పడింది. ఈ రోజు ఉదయం సభ మొదలైనప్పటి నుంచి కోటంరెడ్డి నిరసన తెలియజేస్తూనే ఉన్నారు. తన నియోజక వర్గ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సభలో పోడియం ముందు నిలబడి నియోజకవర్గ సమస్యలపై స్పీకర్‌కు కోటంరెడ్డి విజ్ఞప్తి చేశారు. అయితే నమ్మకద్రోహి శ్రీధర్ రెడ్డి అని.. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దున వ్యక్తి, జగన్ ఫోటో పెట్టుకుని, ఫ్యాన్ గుర్తుపై గెలిచి మోసం చేశారని మంత్రి జోగి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాన్ ప్రకారమే ఇదంతా జరుగుతోందని మరో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ఈ క్రమంలో కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని ఈ షెషన్ మెత్తానికి సస్పెండ్ చేస్తూ స్పీకర్ తమ్మినేని నిర్ణయం తీసుకున్నారు.

**ఉదయం నుంచి నిలబడే కోటంరెడ్డి నిరసన...**

ఈరోజు ఉదయం సభ మొదలై స్పీకర్ ప్రశ్నోత్తరాలు చేపట్టిన వెంటనే నియోజకవర్గ సమస్యలను ప్రస్తావిస్తూ కోటంరెడ్డి ప్లకార్డుతో సభలో నిలబడ్డారు. దీంతో క్వశ్చన్ అవర్‌లో మెంబర్ మధ్యలో మాట్లాడకూడదని స్పీకర్ తెలిపారు. "శ్రీధర్ రెడ్డి మీరు ప్రభుత్వానికి సమస్యలు చెప్పుకోవాలంటే నేను గవర్నమెంట్‌కు తెలియజేస్తాను. మీరు చేస్తున్న ప్రొటెస్ట్‌ను హౌస్, నేను కూడా గుర్తించాం. మీరు కంటిన్యూగా ఇలా చేయడం తగదు. మీరు కుర్చుంటే ప్రభుత్వం స్పందిస్తుంది" అని స్పీకర్ తమ్మినేని తెలిపారు.

బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి స్పందిస్తూ... సమస్యలు లేని సొసైటీ ఉండదని.. సమస్యలను ఏ వేదికలో తీర్చుకోవాలనేది చూడాలన్నారు. గవర్నర్ ప్రసంగం జరగాల్సిన సమయంలో వ్యక్తిగత అంశాలు అడగడం సమంజనం కాదని తెలిపారు. కోటంరెడ్డి ఇబ్బందులను రిప్రజెంట్ చేస్తే తాము స్పందిస్తామన్నారు.

మంత్రి అంబటి రాంబాబు మట్లాడుతూ.. శ్రీధర్ రెడ్డి కావాలనే రగడ చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఆయన హౌస్‌ను ఇబ్బందిపెట్టి ప్రజల దృష్టిలో పడాలని చూస్తున్నారన్నారు.

టీడీపీ సభ్యులకు తెల్లారే సరికి శ్రీధర్ రెడ్డిపై ప్రేమ వచ్చేసిందే అంటూ యెద్దేవా చేశారు. శ్రీధర్ రెడ్డి ఇక్కడకు వచ్చి తెలుగుదేశంతో చేతులు కలిపి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. "శ్రీధర్ రెడ్డి నమ్మక ద్రోహి అని... శ్రీధర్ రెడ్డిని క్షమించొద్ద అని, అవకాశం ఇవ్వద్దు అవసరం అయితే చర్యలు తీసుకోండి" అంటూ స్పీకర్‌కు మంత్రి అంబటి వినతి చేశారు. అయినప్పటికీ ఉదయం నుంచి నిలబడే కోటంరెడ్డి తన నిరసనను తెలియజేశారు.

# సీనియర్ సిటిజన్లకు ప్రామాణిక సేవల కోసం నమూనా

న్యూఢిల్లీ, మార్చి 16:సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమంగా అంతరించిపోతున్న కారణంగా తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 అమలులోకి వచ్చింది. చట్టంలోని నిబంధనలను సక్రమంగా అమలు చేయడం కోసం, రాష్ట్ర-నిర్దిష్ట క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వారి సంబంధిత రాష్ట్ర నియమాలను తెలియజేయడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు/ యూటీ లకు నమూనా నిబంధనలను (మోడల్ రూల్స్) పంపిణీ చేసింది. దశాబ్దానికి పైగా ఈ చట్టం అమలులో ఉంది. వివిధ లబ్దిదారుల నుండి స్వీకరించిన అభిప్రాయాల ఆధారంగా, చట్టం యొక్క నిబంధనలను మరింత సమకాలీనంగా మరియు ప్రభావవంతంగా చేయడానికి తగిన విధంగా సవరించడం సముచితమని కనుగొనబడింది. అందువల్ల, మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్ జీ ఓ లు మరియు ఈ రంగంలోని నిపుణులతో సరైన సంప్రదింపుల తర్వాత, తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ (సవరణ) బిల్లు, 2019ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. నారాయణస్వామి ఈరోజు రాజ్య సభలో లిఖితపూర్వక సమాధా నంలో ఈ సమాచారాన్ని అందించారు.

# మిషన్ అంత్యోదయ సర్వే లక్ష్యాలు

న్యూఢిల్లీ, మార్చి 16:కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల కింద గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి 27 మంత్రిత్వశాఖలు/ విభాగాలు అందజేస్తున్న వనరులను సంపూర్ణంగా నిర్వహించడానికిగాను మిషన్ అంత్యోదయ సర్వేను రూపొందించారు. ఇది వివిధ అంశాలతో కూడిన బాధ్యతాయుతమైన విధివిధానాల వ్యవస్థ. ఇది గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయడానికి చక్కగా ఉపయోగపడుతోంది. దేశంలోని 2 లక్షలా 69 వేల 253 గ్రామపంచాయతీలకు సంబంధించి ఏర్పడే అంతరాలను విశ్లేషించడానికి దీన్ని ఉపయోగిస్తారు. దేశంలోని ఆరున్నర లక్షల గ్రామాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, సేవల సమాచార సేకరణ, సర్వే చేయడమనేది అంత్యోదయ పథకం ప్రాథమిక లక్ష్యం. మిషన్ అంత్యోదయ సర్వే అనేది అంతరాల విశ్లేషణ చేయడానికిగాను ద్వితీయ స్థాయి సమాచారాన్ని అందిస్తుంది. గ్రామ పంచాయతీ, బ్లాక్, జిల్లా స్థాయిల్లో అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయడానికిగాను ఈ సమాచారం కీలకమైన ఇన్ పుట్ గా ఉపయోగపడుతుంది.

ఇది కన్వర్జెన్స్ ఫ్రేమ్ వర్క్ కావడంతో మిషన్ అంత్యోదయ సర్వేకు నిధుల కేటాయింపు జరగలేదు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అందుబాటులో వున్న నిధులతో ఈ సర్వేను నిర్వహించడం జరుగుతోంది. మిషన్ అంత్యోదయ సర్వే 2022-23 ను ఏప్రిల్ 15, 2023నాటికి పూర్తి చేయాలని సంకల్పించారు. గుర్తించిన అన్ని రకాల ప్రాథమిక అవసరాలను నిర్దిష్ట సమయంలో తీర్చగలిగేలా మిషన్ అంత్యోదయ ప్రో?త్సహిస్తుంది. వ్యక్తులకుగానీ, కుటుంబాలకుగానీ, కమ్యూనిటీ స్థాయిలోగానీ ఏర్పడే ప్రాథమిక అవసరాలను సంతృప్తస్థాయిలో తీర్చడానికిగాను ప్రభుత్వ పథకాల అమలును బలంగా, వేగంగా చేస్తారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పథక ప్రణాళిక భాగస్వామ్య విధానానికి ఇది మద్దతు ఇస్తుంది. తద్వారా సేవల అందుబాటు పెరుగుతుంది. ప్రజా సంఘాలు, సంస్థల ఐక్య వేదిక తయారీకి అవకాశం లభిస్తుంది. స్థానిక స్థాయిలో పాలన మెరుగవుతుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఈ సర్వే సమాచారం ఉపయోగపడుతుంది.

ఈ సమాచారం ఈ రోజు రాజ్యసభలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సాధ్వి నిరంజన జ్యోతి రాతపూర్వకంగా అందజేశారు.

# జాతీయ రహదారులనిర్మాణంలో ఉక్కు మడ్డిప్రయోగాత్మక వినియోగానికి ఎన్‌హెచ్ఎఐశ్రీకారం

న్యూఢిల్లీ, మార్చి 16:ప్రభుత్వ అనుసరిస్తున్న 'వర్థం నుంచి అర్థం' కార్యక్రమానికి అనుగుణంగానే కాకుండా పర్యావరణపరంగా సుస్థిర జాతీయ రహదారుల నిర్మాణాన్ని 'ఎన్‌హెచ్ఎఐ' న్ని ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా 'ఉక్కు మడ్డి' (స్టీల్ శ్లాగ్)ని ప్రయోగాత్మకంగా వినియోగించడం ప్రారంభించింది. తద్వారా జాతీయ రహదారులకు నిర్మాణ సామగ్రి కొరత సమస్య కూడా తీరుతుంది. అంతేగాక ఇసుక, కంకర లేదా రాతిపొడి వంటి సహజ కంకరలకు బదులు ఉక్కు పరిశ్రమ వ్యర్థాలను వినియోగించుకోవచ్చు.

ఈ వినూత్న కృషిలో భాగంగా ఉక్కు మడ్డితో దేశంలోనే తొలిసారి రోడ్డు నిర్మాణ నాణ్యతగల కాంక్రీట్ (పిక్యుసి) తయారీకి 'ఎన్‌హెచ్ఎఐ' ప్రయోగాత్మకంగా శ్రీకారం చుట్టింది. ముంబై సమీపంలోని ఎన్‌హెచ్-66 కింద పన్వేల్ - ఇందాపూర్ సెక్షన్ పరిధిలోగల రాయ్‌గఢ్ జిల్లాలో 'పిక్యుసి' కోసం కిలోమీటరు పొడవున ప్రయోగాత్మక అతుకు రోడ్డు నిర్మించేందుకు కేంద్రీయ రహదారి నిర్మాణ సంస్థ (సిఆర్ఆర్ఐ)కు అనుమతి ఇచ్చింది. ఇక్కడ సహజ కంకరల స్థానంలో 100 శాతం ఉక్కు మడ్డిని వినియోగించగా ప్రయోగ ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు, భవనాల-నిర్మాణాల వ్యర్థాల వంటివాటిని కొత్త ప్రత్యామ్నాయాలుగా వినియోగించడాన్ని 'ఎన్‌హెచ్ఎఐ' ప్రోత్సహిస్తోంది. తాజాగా ఉక్కు మడ్డితో రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ద్వారా 'వ్యర్థాన్ని అర్థంగా' మార్చే ప్రయోగం ఇందుకు ఒక ఉదాహరణ. రహదారులు వేయడంలో ఇలాంటి సరంజామా వాడకం వాటి నిర్మాణంలో మరింత పొదుపు సాధించేందుకు తోడ్పడుతుంది. అంతేగాక వృత్తాకార ఆర్థిక వ్యవస్థతోపాటు వనరుల వినియోగ సామర్థ్యాన్ని పెంచుతుంది.

# రాబోయే 20 సంవత్సరాలలో ఏడాదికి 80 వేల చక్రాలను తయారు చేసే సామర్థ్యంగల ఫోర్జ్ డ్ వీల్ ప్లాంట్ తయారీ

న్యూఢిల్లీ, మార్చి 16:మన రైళ్లకు కావాల్సిన ఫోర్జ్ డ్ చక్రాలను దేశంలోనే తయారు చేసుకోవాలనే లక్ష్యంతో మన రైల్వేశాఖ టెండర్లకు ఆహ్వానం పలికింది. రానున్న రెండు దశాబ్దాలలో ప్రతి ఏడాది 80 వేల చక్రాలను తయారు చేసుకోవాలనే లక్ష్యంతో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశీయ వనరులద్వారా ఈ పని చేయడం జరుగుతుంది. దేశంలో తయారీ విధానంద్వారా దిగుమతులను తగ్గించుకోవాలనే విధానంలో ఇది ముఖ్యమైన కార్యక్రమం. పోటీవాతావరణంలో, పారదర్శకంగా బిడ్డింగ్ ప్రక్రియ నిర్వహించారు. టెండర్లను 24 జనవరి 2023న తెరవడం జరిగింది. మెస్సర్స్ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మెస్సర్స్ భారత్ ఫోర్జ్ -పుణే, మెస్సర్స్ రామకృష్ణ ఫోర్జింగ్స్ - కోల్ కతా అనే సంస్థలనుంచి మూడు బిడ్లు వచ్చాయి. ధరల బిడ్డును 14-03-2023ను తెరవడం జరిగింది. వీటిలో ఎల్ 1గా కోల్ కతాకు చెందిన రామకృష్ణ ఫోర్జింగ్ లిమిటెడ్ నిలిచింది. ఎల్ 2గా పుణేకు చెందిన మెస్సర్స్ భారత్ ఫోర్జ్ , ఎల్ 3 గా ఎస్ ఏ ఐ ఎల్ నిలిచింది.

బిడ్ చేజిక్కించుకున్న సంస్థ దాన్ని దక్కించుకున్న రోజునుంచి 36 నెలల్లో కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలి. ఆ తర్వాత ప్రతి ఏడాది 80వేల వివిధ రకాల చక్రాలను సరఫరా చేయాల్సి వుంటుంది. వర్తించే ధరలను మూడు సంవత్సరాలపాటు ప్రతి ఏడాది 2 శాతం తగ్గించడం జరుగుతుంది. 4వ ఏడాది తర్వాతనుంచి వర్తించే ధరలను కోట్ చేసిన ధరల్లో 94శాతంగా నిర్ధారించడం జరిగింది. ఇది 20 సంవత్సరాలపాటు అమల్లో వుంటుంది. ముందే నిర్ణయించే ధరల తేడా క్లాజ్ నేది మూడు నెలలకొకసారి దరలకు వర్తిస్తుంది.

ప్రస్తుతం టన్నుకు సరాసరి ధర రూ. 1, 87,000 తీసుకొని ఎస్ ఏ ఐ ఎల్ సరఫరా చేస్తోంది. ప్రస్తుతం ఎస్ ఏ ఐ ఎల్ దగ్గర 40 వేల చక్రాల తయారీ సామర్థ్యం వుంది. ఆర్ ఐ ఎన్ ఎల్ దగ్గర 80 వేల చక్రాల సామర్థ్యం వుంది. ఇది వాణిజ్యపర ఉత్పత్తిని ఇంకా ప్రారంభించాల్సి వుంది. మొత్తం ఉత్పత్తి సంఖ్య 1, 20, 000భారతీయ రైల్వే శాఖ 1960లనుంచి ఈ ఫోర్జ్ డ్ చక్రాలను దిగుమతి చేసుకుంటోంది. బ్రిటన్, చెక్ రిపబ్లిక్, బ్రెజిల్, రొమాని, జపాన్, చైనా, ఉక్రెయిన్, రష్యా దేశాలనుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. 2022-23 సంవత్సరానికిగాను రూ. 520 కోట్ల విలువయ్యే 80 వేల చక్రాలను చైనా ,రష్యాలనుంచి దిగుమతి చేసుకోగా, మిగతా 40వేల చక్రాలను ఎస్ ఏ ఐ ఎల్ సరఫరా చేసింది. ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతుండడంతో మనకు అవసరమయ్యే చక్రాలను చైనానుంచి దిగుమతి చేసుకుంటున్నాం. వేగంగా ప్రయాణించే రైళ్ల సంఖ్య పెరుగుతుండడంతో 2026నాటికి మనకు కావాల్సిన చక్రాల సంఖ్య 2 లక్షల దాకా వుంటుందని అంచనా వేయడం జరిగింది.

# ప్రధానమంత్రి ఆవాస యోజన - గ్రామీణ పథకాన్ని ప్రోత్సహించడానికి చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 16:గ్రామీణ ప్రాంతాల్లోని పేదలందరికీ సొంత గృహాలను కల్పించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 1, 2016న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆవాస యోజన -గ్రామీణ ( పిఎంఏవై-జి) పథకాన్ని ప్రారంభించడం జరిగింది. దీని ద్వారా మార్చి, 2024 నాటికి దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రెండు కోట్ల 95 లక్షల పక్కా గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటిలో రెండు కోట్లా 94 లక్షల గృహాలను రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించడం జరిగంది.

ఈ 2. 94 కోట్ల గృహాలలో 2.85 కోట్ల గృహాలను ఆయా రాష్ట్రాలు, కేందపాలిత ప్రాంతాలలోని లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగింది. వీటిలో 2.18 కోట్ల ఇళ్లను మార్చి 11, 2023 నాటికి నిర్మించడం పూర్తయింది. పిఎంఏవై-జిని ప్రోత్సహించడానికిగాను మంత్రిత్వశాఖ కింది చర్యలను తీసుకోవడం జరిగింది.

మంత్రిత్వ స్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి పథకం ఎంతవరకు వచ్చిందో తెలుసుకోవడం జరుగుతోంది. పథకం అమలు పర్యవేక్షణ చేయడానికిగా పిఎంఏవై-జి డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా రాష్ట్రప్రభుత్వాలకే, కేంద్రపాలిత ప్రాంతాలకు లక్ష్యాలను నిర్దేశించి, తగిన నిధులను విడుదల చేయడం జరుగుతోంది.

రాష్ట్రాలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు చేస్తూ కేంద్ర రాష్ట్ర వాటా నిధులు విడుదలయ్యేలా చూడడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలను ఇవ్వడం జరుగుతోంది. గృహనిర్మాణంలో ఉత్తమస్థాయి కృషి చేసిన రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు, ఆయా జిల్లాలు, బ్లాక్ స్థాయిలకు అవార్డులను ఇవ్వడం జరుగుతోంది. డ్యాష్ బోర్డ్ సూచిక ఆధారంగా అవార్డులను ఇవ్వడం జరుగుతోంది. తద్వారా ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మధ్యన ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం ఏర్పడుతుంది. దాంతో లక్ష్యసాధన సులువవుతోంది.

పిఎంఏవై-జి కింద ఒక పక్కా గృహం సైజు 25 చదరపు మీటర్లు. ఇందులోనే వంట చేసుకోవడానికిగాను పరిశుభ్రమైన ప్రాంతంకూడా వుంటుంది.

పిఎంఏవై - జి కింద కేటాయించిన మినిమమ్ యూనిట్ ఏరియాకంటే ఎక్కువ స్థలంలో ఇళ్లను నిర్మించుకోవడానికిగాను లబ్ధిదారులకు స్వేచ్ఛ వుంది. ప్రభుత్వం పేర్కొన్న మినిమమ్ యూనిట్ ఏరియాను పెంచాలనే ప్రతిపాదన ఏదీ మంత్రిత్వశాఖ వద్ద లేదు.

# మెరుగైన పర్యవేక్షణ, సమన్వయానికి 100 స్మార్ట్ నగరాల్లో సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు

న్యూఢిల్లీ, మార్చి 16:భారత ప్రభుత్వం, 25 జూన్ 2015న స్మార్ట్ సిటీస్ మిషన్ (ఎస్.సి.ఎం)ని ప్రారంభించింది. ఇందులో భాగంగా జనవరి 2016 నుండి జూన్ 2018 వరకు 4 రౌండ్ల పోటీల ద్వారా 100 స్మార్ట్ సిటీలు ఎంపిక చేయబడ్డాయి. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద, మొత్తం 100 స్మార్ట్ సిటీలలో ఐసీసీసీలు (ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు) అందుబాటులోకి వచ్చాయి. ఇవి అభివృద్ధి కోసం నిర్ణయాత్మక మద్దతు వ్యవస్థతో పౌరుడి జీవన నాణ్యత పెంపొందించేందుకు గాను నగరాల మెదడు మరియు నాడీ కేంద్రంగా పనిచేయాలని భావించబడ్డాయి. ట్రాఫిక్ నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి పంపిణీ నిర్వహణ వంటి అంశాలలో మెరుగైన పర్యవేక్షణ, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో ఈ ఐసీసీసీలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. కోవిడ్-19 మహమ్మారి మెరుగైన నిర్వహణ కోసం స్మార్ట్ సిటీ ఐసీసీసీలు మరియు సంబంధిత స్మార్ట్ మౌలిక సదుపాయాలను కూడా సమర్థవంతంగా ఉపయోగించబడ్డాయి. రియల్-టైమ్ డేటాను తక్కువగా ఉపయోగించుకొని మరింతగా గరిష్ఠంగా లబ్ది పొందేందుకు.. కేంద్రీకృత పర్యవేక్షణ మరియు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో నగరాలను చేర్చడం, సామర్థ్యం మరియు ఆవిష్కరణల వైపు నడిపించడంలో కూడా ఈ కేంద్రాలు సహాయపడతున్నాయి. మొత్తం 100 ఐసీసీసీలలో 30 ట్రాఫిక్ నిర్వహణ మరియు రవాణా సమస్యలకు సంబంధించిన అంశాలను పర్యవేక్షించేందుకు సంబంధించిన 'అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్' (ఏటీసీఎస్), ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐటీఎంఎస్), రెడ్ లైట్ ఉల్లంఘన గుర్తించే (ఆర్ఎల్వీడీ), ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సిస్టమ్ (ఏఎన్పీఆర్) అందుబాటులో ఉన్నాయి. అహ్మదాబాద్, సూరత్, ఛండీగఢ్, కాన్పూర్, లూధియానా, నాసిక్, సహారాన్‌పూర్, ఉజ్జయిని, విశాఖపట్నం వంటి పలు నగరాలు ఐసీసీసీలలో భాగంగా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థలను స్వీకరించాయి. స్థానిక ప్రతిభావంతులు/స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి, గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రవాణా 4 ఆల్ ఛాలెంజ్ (టీ4ఆల్)ను 15 ఏప్రిల్ 2021న ప్రారంభించింది. పౌరులందరి అవసరాలకు మెరుగైన సేవలందించేందుకు ప్రజా రవాణాను మెరుగుపరిచే పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి నగరాలు, పౌర సమూహాలు మరియు స్టార్టప్‌లను ఒకచోట చేర్చడం ఈ ఛాలెంజ్ లక్ష్యం. ట్రాఫిక్ ఉల్లంఘనలు/ చలాన్ల డేటా, ఇ-చలాన్ల ఉత్పత్తి మొదలైనవి స్మార్ట్ సిటీస్ మిషన్ యొక్క జియోస్పేషియల్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (జీఎంఐఎస్) కేంద్రంగా నిర్వహించబడతాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఐటిఎంఎస్ ద్వారా నగరం/ స్థానం వారీగా మరియు సంవత్సరం వారీగా చలాన్‌ల గణాంకాలు అనుబంధం ? ఎ లో వివరంగా అందించబడినాయి.

# ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో నాలుగు రాష్ట్రాల్లో గ్రీన్ నేషనల్ హైవే కారిడార్ ప్రాజెక్ట్ అమలు

న్యూఢిల్లీ, మార్చి 16:హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మొత్తం 781 కి.మీ పొడవున గ్రీన్ నేషనల్ హైవే కారిడార్స్ ప్రాజెక్ట్ (జి.ఎన్.హెచ్.సి.పి) నిర్మాణానికి గాను కావాల్సిన రుణ సహాయానికి సంబంధించి భారత ప్రభుత్వం మరియు ప్రపంచ బ్యాంకు ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 1288.24 మిలియన్ల అమెరికా డాలర్లకు (రూ. 7,662.47 కోట్లు) 500 మిలియన్ డాలర్ల రుణ సహాయానికి సంబంధించి ఈ రుణ ఒప్పందం జరిగింది. జి.ఎన్.హెచ్.సి.పి లక్ష్యం సిమెంట్ ట్రీట్ చేయబడిన సబ్ బేస్/రీక్లెయిమ్డ్ తారు పేవ్‌మెంట్, సున్నం వంటి స్థానిక/ ఉపాంత పదార్థాలను ఉపయోగించడం ద్వారా సహజ వనరులను పరిరక్షించే నిబంధనలను చేర్చడం.

తద్వారా వాతావరణ స్థితిస్థాపకత మరియు గ్రీన్ టెక్నాలజీల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన మరియు గ్రీన్ రహదారి ఏర్పాటు. ఫ్లై యాష్, వ్యర్థ ప్లాస్టిక్, హైడ్రోసీడింగ్, కోకో/జూట్ ఫైబర్ వంటి వాటితో స్లోప్ ప్రొటెక్షన్ కోసం బయో-ఇంజనీరింగ్ చర్యలు, ఇది గ్రీన్ టెక్నాలజీలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో మంత్రిత్వ శాఖ సామర్థ్యాన్ని పెంచుతుంది.

ఈ సమాచారాన్ని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

# పదేళ్ల తర్వాత ట్రాక్టర్ల రద్దుపై స్పష్టత ఇచ్చినరోడ్డు రవాణా-రహదారులమంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మార్చి 16:దేశంలో వినియోగ అనర్హ, కాలుష్య కారక రవాణా-రవాణాయేతర వాహనాలను తుక్కు కిందకు మార్చే 'వాహన తుక్కు విధానం లేదా వాహన స్వచ్ఛంద ఆధునికీకరణ కార్యక్రమాన్ని' కేంద్ర రోడ్డు రవాణా-రహదారుల మంత్రిత్వ శాఖ రూపొందించింది.

ఈ విధానం కింద వాహనాలను తుక్కు కింద పరిగణించడంపై వాటి వినియోగ కాలానికి ఎలాంటి నిర్దిష్ట పరిమితి నిర్దేశించలేదు. ఆ మేరకు స్వయంచాలిత పరీక్షా కేంద్రంలో తనిఖీ చేసిన తర్వాత అది వినియోగార్హమైతే రహదారులపై వాడుకోవచ్చు.

ఇక వ్యవసాయ రంగంలో వాడే ట్రాక్టర్లను వాణిజ్యేతర వాహనం విభాగంలో చేర్చగా, వీటి తుక్కు పరిగణన వ్యవధిని తొలుత 15 ఏళ్లుగా నిర్ణయించారు.

అయితే, ప్రారంభ రిజిస్ట్రేషన్ తర్వాత ఆ వ్యవధి పూర్తయ్యాక, మరో ఐదేళ్లపాటు వాడకానికి వీలుగా నవీకరించుకోవచ్చు. అలాగే 16.01.2023నాటి 'జిఎస్ఆర్' 29(ఇ) ద్వారా నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిర్దిష్ట కేంద్ర ప్రభుత్వ వాహనాలు మినహా మిగిలిన వాటికి తుక్కు పరిగణన వ్యవధిని నిర్ణయించలేదు.దేశంలో పదేళ్లపాటు వాడిన ట్రాక్టర్లను తుక్కు కింద పరిగణించాలని ప్రభుత్వం నిర్ణయించిందంటూ వాట్సాప్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో వదంతులు ప్రచారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అవి పూర్తిగా అవాస్తవమని, నిరాధార వదంతులతో ఇటువంటి తప్పుడు సమాచారమిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రిత్వశాఖ హెచ్చరించింది.

# జగన్ సర్కార్‌కు మరో సారి హైకోర్టు లో ఎదురుదెబ్బ

అమరావతి మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: జగన్ సర్కార్?కు మరో సారి హైకోర్టు లో ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగుల సమస్యలపై ఏపీ ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు ప్రభుత్వ ఉద్యోగ సంఘాన్ని ఆహ్వానించాలని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు ఆహ్వానించకపోవడంపై జీఈఏ అధ్యక్షుడు సూర్యనారాయణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈనెల 7న ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ భేటీ అధికారికం కాదంటూ ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు దృష్టికి తెచ్చారు. అయితే వాదనలు విన్న న్యాయస్థానం ప్రభుత్వ లాయర్ వాదనలను తోచిపుచ్చింది. హైకోర్టు ఉత్తర్వులపై ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఏపీ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగుల ఒత్తిడి నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో భేటీ అవుతోంది. ఈ సమావేశాల్లో అమరావతి జేఏసీ నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు.

జీతాలు సకాలంలో అందక, డీఏ బకాయిలు, వైద్య ఖర్చుల బిల్లుల తిరిగి చెల్లింపు, ఏపీజీఎల్ఐ, పీఎఫ్ బకాయిలు తదితర చిరకాల డిమాండ్లలో ఏ ఒక్కటీ పరిష్కారమయ్యే అవకాశాలు కనుచూపుమేరలో కనబడని నేపథ్యంలో ఉద్యోగులు ఉద్యమబాటకు సిద్ధమయ్యారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగులు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగ సంఘాల నేతలు బొప్పరాజు వెంకటేశ్వర్లు సచివాలయ ఉద్యోగుల సంఘం నేత వెంకట్రామిరెడ్డి, ఏపీ ఎన్జీవోల సంఘం నుంచి బండి శ్రీనివాసరావును ఆహ్వానించారు.

# 10 జతల వందే భారత్ ఎక్స్‌ప్రెస్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో ప్రస్తుతం నడుస్తున్నాయి

న్యూఢిల్లీ, మార్చి 16:మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ మరియు వారణాసి మధ్య 15.2.2019 న ప్రారంభం అయింది . ప్రస్తుతం, భారతీయ రైల్వే (ఎఖీ) నెట్‌వర్క్‌లో 10 జతల వందే భారత్ ఎక్స్‌ప్రెస్లు నడుస్తున్నాయి.

కోచ్‌ల ఇతర వస్తువులతో సహా వందే భారత్ రైళ్ల సదుపాయం పీ హెచ్-21 రైల్ బోగీలు (రోలింగ్ స్టాక్) ప్రోగ్రామ్ (క్యారేజీలు) కింద వస్తుంది, దీని కోసం 2022-2023 ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనాలో రూ. 19479 కోట్లు అందుబాటులో ఉంచబడ్డాయి. ఇంకా, భారతీయ రైల్వేల ఉత్పత్తి యూనిట్లలో ((ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, రైల్ కోచ్ ఫ్యాక్టరీ మరియు ఆధునిక కోచ్ ఫ్యాక్టరీ) ఐ ఆర్ ఐ ఆర్ డిజైన్ ప్రకారం102 వందే భారత్ రేక్‌ల (2022-2023లో 35 మరియు 2023-2024లో 67) ఉత్పత్తి ప్రణాళికను విడుదల చేసింది. మొత్తం 75 వందే భారత్ రేక్‌లు చైర్ కార్ వెర్షన్‌గా ప్లాన్ చేయబడ్డాయి మరియు మిగిలినవి స్లీపర్ వెర్షన్‌గా ప్లాన్ చేయబడ్డాయి.

ఐఆర్‌లో తయారీకి సాంకేతిక భాగస్వాములను ఎంపిక చేయడానికి టెండర్లలో మూడు విభిన్న సాంకేతికతలతో కూడిన 400 వందే భారత్ రైళ్లను (స్లీపర్ వెర్షన్) ఐ ఆర్ మానవశక్తితో తయారు చేయడానికి కూడా ఐ ఆర్ ఉత్పత్తి యూనిట్లలో ప్రణాళిక సిద్ధం చేసింది. పైన పేర్కొన్న వాటితో పాటు, 8000 వందే భారత్ కోచ్‌లు కూడా బడ్జెట్ 2023-24 కింద ప్రతిపాదించబడ్డాయి.

కవచ్‌తో రైల్వే నెట్‌వర్క్‌ను క్రమంగా కవర్ చేయాలని ప్రతిపాదించబడింది. ప్రస్తుతం, దక్షిణ మధ్య రైల్వేలో 1455 రూట్ కిమీలో కవచ్ అమలు చేయబడింది. ఇంకా, ఇండియన్ రైల్వేస్‌లోని ఢిల్లీ-ముంబై మరియు ఢిల్లీ-హౌరా సెక్షన్‌లలో దాదాపు 3000 రూట్ కి.మీల కవచ్ పనులకు కాంట్రాక్టులు ఇవ్వబడ్డాయి మరియు పని పురోగతిలో ఉంది.

రైల్ కార్గోను నిర్వహించడానికి అదనపు టెర్మినల్స్ అభివృద్ధిలో ప్రైవేట్ పరిశ్రమ నుండి పెట్టుబడిని పెంచడానికి, కొత్త గతి శక్తి మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్ (ఉఅు) విధానం 15.12.2021న ప్రారంభించబడింది. ఈ టెర్మినల్స్ రైల్వేయేతర భూమిలో, అలాగే పాక్షికంగా లేదా పూర్తిగా రైల్వే భూమిలో నిర్మించబడతాయి. మూడు ఆర్థిక సంవత్సరాల్లో అంటే 2022-23, 2023-24 మరియు 2024-25లో 100 గతి శక్తి కార్గో టెర్మినల్స్ (ఉఅులు) కమిషన్ చేయడమే లక్ష్యం, వాటిలో 30 జీ సీ టీ లు ఇప్పటికే కమిషన్ చేయబడ్డాయి. జిసిటి విధానంలో కార్గో టెర్మినల్స్ అభివృద్ధికి ఇప్పటి వరకు 145 దరఖాస్తులు రాగా, 103 సూత్రప్రాయ అనుమతులు జారీ అయ్యాయి.

రైల్వే, కమ్యూనికేషన్స్ మరియు ఎలక్ట్రానిక్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# నిండు గర్భిణికి ఏసీపీ చేయూత.. పండంటి బిడ్డకు జననం

నిజామాబాద్, మార్చి 16:నిజాంబాద్ జిల్లాలోని బోధన్ పట్టణంలో ఓ గర్భిణీకి చేయూతను అందించిన బోధన్ ఏసిపి కిరణ్ కుమార్ పట్ల ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. పోలీసులంటేనే భయపడే ఈ రోజుల్లో పోలీస్ డివిజనల్ అధికారి తనకు సంబంధం లేని ఆసుపత్రి వ్యవహారంలో కలగజేసుకుని తమ సిబ్బందిని అలర్ట్ చేసి ఓ మహిళకు వైద్యం అందించడం.. పండంటి బిడ్డకు ఆ తల్లి జన్మనివ్వడం పోలీస్ శాఖ కిరణ్ కుమార్ సేవలు వన్నె తెచ్చే విధంగా ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో రుద్రూర్ మండలం రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన నాగలక్ష్మి అనే ఒక ప్రసవ మహిళా ప్రభుత్వాసుపత్రికి రాత్రిపూట పోతే డెలివరీ చెయ్యకపోగా ..బయటికి గెంటేశారని బాధిత మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గంటల తరబడి ఎంత ప్రాధేయ పడ్డా ఆసుపత్రి సిబ్బంది ,వైద్యులు కనికరింపు చూపలేదని బాధితులు తెలిపారు, చేసేది ఏమీ లేక బాధితులు ఏసిపి కిరణ్ కుమార్ కి రాత్రి ఒంటి గంట సమయంలో ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన ఏసీపీ కిరణ్ కుమార్ బోధన్ టౌన్ ఏఎస్ఐ శ్రీనివాస్ ను .. సిబ్బందిని బోధన్ ప్రభుత్వాసుపత్రికి పంపారు. వెంటనే ఏఎస్ఐ ఏ సి పి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు అక్కడికి వెళ్లి, ఆస్పత్రి సిబ్బంది వైద్యులతో మాట్లాడి ప్రసవ మహిళను ఆ రాత్రి అడ్మిట్ చేశారు. పరిస్థితి విషమించడంతో, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు సక్రమంగా అందించడం, ఆ తర్వాత పండంటి ఆడబిడ్డ పుట్టడంతో ఆ కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా మండలి అధ్యక్షురాలు బుడ్డోల సోనీ, ప్రసవ మహిళా కుటుంబ సభ్యులు కూడా మాట్లాడుతూ.. డెలివరీ కోసం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే ఎంతోమందికి ఫోన్ చేస్తే ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేదని, ఆ పరిస్థితిలో మళ్లీ తాము ఆటో కట్టుకొని రుద్రూర్ గ్రామానికి తిరుగు ప్రయాణం కాగా పురిటి నొప్పులు రావడంతో, బోధన్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లామన్నారు.

# టిడిపి ఆందోళన.. పాల్గొన్న నటుడు.. ఎమ్మెల్యే బాలకృష్ణ



అమరావతి, మార్చి 16:ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసెంబ్లీ వద్ద టిడిపి చేపట్టిన ఆందోళనలో పాల్గొన్నారు ఎమ్మెల్యే..నటుడు బాలకృష్ణ. ఏపీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈరోజు బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా హాజరయ్యారు. ఏపీలో దివాలా బడ్జెట్.. జగన్ రెడ్డి కళకళ.. ప్రజలు గిలగిల అని రాసి ఉన్న బ్యానర్ ను పట్టుకుని టీడీపీ సభ్యులతో కలిసి అసెంబ్లీకి బాలయ్య వచ్చారు.

ఈ సందర్భంగా 'అప్పుల ఆంధ్రప్రదేశ్' అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. మరోవైపు అసెంబ్లీ లాబీల్లో బాలకృష్ణ సందడి చేశారు. బాలయ్యను మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, అమర్నాథ్ పలకరించారు. 'ఏం హీరో గారు' అంటూ బాలయ్యకు బొత్స అభివాదం చేశారు. ఇవాళ కోటు వేసుకురాలేదేమంటూ మంత్రి అమర్నాథ్‌ను ఉద్దేశించి బాలయ్య చమత్కరించారు.

# బడ్జెట్ - వ్యవసాయం, వైద్య ఆరోగ్య రంగాలకు భారీగా నిధులు..



అమరావతి, మార్చి 16:ఏపి బడ్జెట్ లో వ్యవసాయం, వైద్య, ఆరోగ్య, పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి రంగాలకు భారీగా నిధులు కేటాయించారు..నేటి ఉదయం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.. సభలో బడ్జెట్ ప్రసంగానికి అడుగడుగునా ఆటంకం కలిగిస్తున్న 14 మంది తెలుగు దేశం సభ్యులను సభను స్పీకర్ సస్పెండ్ చేశారు.. ఇక ఎపి బడ్జెట్ రూ. 2,79,279 కోట్లు..రెవెన్యూ వ్యయం ? 2,28,540 కోట్లు, రెవెన్యూ లోటు ? 22,316 కోట్లుగా , ద్రవ్య లోటు ? 54,587 కోట్లుగా బుగ్గన పేర్కొన్నారు.. బడ్జెట్ సమావేశానికి ముందుగా శాసనసభలో మాజీ మంత్రి వట్టి వసంత కుమార్ , కుతూహలమ్మ, పాతపాటి సర్రజుతో పాటు మరో ముగ్గురు సభ్యుల మృతి పట్ల సభ సంతాపం తెలిపింది. ఇక సాధారణ బడ్జెట్ అనంతరం వ్యవసాయ బడ్జెట్‌ను వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అసెంబ్లీలో ,మండలిలో వ్యవసాయ బడ్జెట్‌ను పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రవేశపెడతారు..

### బడ్జెట్ లోని ముఖ్యాంశాలు..

రూ. 2,79,279 కోట్లతో ఏపీ బడ్జెట్ ప్రవేశపెట్టిన బుగ్గన.

రెవెన్యూ వ్యయం - 2,28,540 కోట్లు,

మూల ధన వ్యయం- 31,061 కోట్లు

రెవెన్యూ లోటు- 22,316 కోట్లు

ద్రవ్య లోటు - 54,587 కోట్లు

జీఎస్డీపీ లో రెవిన్యూ లోటు - 3.77 శాతం

ద్రవ్య లోటు -1.54 శాతం.

### కేటాయింపుల వివరాలు..

వైఎస్ఆర్ వాహన మిత్ర రూ. 275 కోట్లు.

వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పథకంకు రూ. 125 కోట్లు.

వైఎస్ఆర్ - వీఎం బీమా యోజన పథకంకు రూ. 1600 కోట్లు.

వైఎస్ఆర్ నేతన్న నేస్తం రూ. 200 కోట్లు.

వైఎస్ఆర్ కాపు నేస్తం రూ. 550 కోట్లు.

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకంకు రూ. 21,434.72 కోట్లు.

వైఎస్ఆర్ రైతు భరోసాకు రూ. 4,020 కోట్లు

వైఎస్ఆర్ కళ్యాణమస్తుకు రూ. 200 కోట్లు

వైఎస్సార్ ఆసరా పథకానికి రూ. 6,700కోట్లు

ాఅ కార్పొరేషన్‌కు 8384.93 కోట్లు.

ా కార్పొరేషన్‌కు 2428 కోట్లు.

బీసీ కార్పొరేషన్‌లకు 22,715 కోట్లు.

ఈబీసీ కార్పొరేషన్ కు 6165 కోట్లు.

కాపు కార్పొరేషన్ 4887 కోట్లు.

క్రిస్టియన్ కార్పొరేషన్ కు 115.03 కోట్లు.

బ్రాహ్మణ కార్పొరేషన్ 346.78 కోట్లు.

మైనారిటీ కార్పొరేషన్ 1868.25 కోట్లు.

వ్యవసాయంకు రూ. 11,589.48 కోట్లు.

వైద్య ఆరోగ్య శాఖ కు రూ. 15,882.34 కోట్లు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి రూ. 15,873.83 కోట్లు.

విద్యుత్ శాఖకు రూ. 6,546.21 కోట్లు.

సెకండరీ ఎద్యుకేషన్‌కు రూ. 29,690.71 కోట్లు.

ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బీకి రూ. 9,118.71 కోట్లు.

బ్రాహ్మణ కార్పొరేషన్ - రూ. 346.78 కోట్లు

మైనార్టీ కార్పొరేషన్ రూ. 1,868.25 కోట్లు

పశు సంవర్ధక శాఖ - రూ. 1787 కోట్లు.

పర్యావరణ పరిరక్షణకు ? రూ. 685 కోట్లు.

ఉన్నత విద్యకు - రూ. 2065 కోట్లు.

ఇంధన శాఖకు - రూ. 6546 కోట్లు.

మాధ్యమిక విద్యకు రూ. 29,691 కోట్లు.

అగ్రవర్ణ పేదల సంక్షేమంకోసం రూ. 11,085 కోట్లు.

సివిల్ సప్లయ్ - రూ. 3725 కోట్లు.

ఆర్థిక శాఖకు - 72,424 కోట్లు.

గ్రామ, వార్డు సచివాలయాలు ? 3,858 కోట్లు.

హోంశాఖకు - 8,206 కోట్లు.

హౌసింగ్‌కు - 6,292 కోట్లు.

ఇరిగేషన్‌కు రూ. 11,908 కోట్లు.జగనన్న చేదోడు రూ. 350కోట్లు

జగనన్న విద్యాదీవెన - రూ. 2,841.64 కోట్లు

జగనన్న వసతిదీవెన - రూ. 2,200 కోట్లు

రైతులకు వడ్డీలేని రుణాలు - రూ. 500 కోట్లు

రైతు కుటుంబాలకు పరిహారం కోసం రూ. 20 కోట్లు

వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 1,212 కోట్లు.

లా నేస్తంకు రూ. 17 కోట్లు.

ఈబీసీ నేస్తంకు రూ. 610 కోట్లు.

నాడు- నేడు పథకానికి రూ. 3,500కోట్లు.

వైఎస్సార్ చేయూత పథకానికి రూ. 5వేల కోట్లు.

మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీకి రూ. 50 కోట్లు.

ఈబీసీ నేస్తంకు రూ. 610 కోట్లు.

అమ్మఒడి పథకానికి రూ. 6,500 కోట్లు.

మొత్తం డీబీటీ స్కీంలకు రూ. 54,228.36 కోట్లు.

ధర స్థిరీకరణ నిధి రూ. 3వేల కోట్లు.

# భారతీయ రైల్వేలకు 2030కల్లా నికరశూన్య కర్బన ఉద్గార స్థాయి

న్యూఢిల్లీ, మార్చి 16:భారతీయ రైల్వేలు 2030 నాటికల్లా నికరశూన్య కర్బన ఉద్గార స్థాయికి చేరడాన్ని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఈ దిశగా కర్బన ఉద్గారాల తగ్గింపునకు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. ఈ మేరకు ఇంధన పొదుపు సాంకేతికతల వినియోగం వైపు మళ్లాలని, తదనుగుణంగా పునరుత్పత్తి సామర్థ్యంతో త్రీ ఫేజ్ విద్యుత్ ఇంజన్ల తయారీ, 'హెడ్ ఆన్ జనరేషన్' (ఇంజన్‌తోపాటు రైలులో అవసరాలన్నిటికీ విద్యుత్ సరఫరా) సాంకేతికత వినియోగం, భవనాలతోపాటు బోగీలలో 'ఎల్ఇడి''లైట్ల వాడకం, అత్యుత్తమ నాణ్యతగల పరికరాల వాడకం, అటవీకరణ వంటి చర్యలు తీసుకుంటుంది. అంతేకాకుండా నికరశూన్య కర్బన ఉద్గార లక్ష్యసాధనకు తగిన కీలక వ్యూహాలు కూడా సిద్ధం చేసుకుంటుంది. ఇందులో పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా విద్యుదుత్పాదన; డీజిల్ నుంచి విద్యుత్ వినియోగం వైపు మళ్లడం; ఇంధన పొదుపు చర్యలకు ప్రోత్సాహం వంటివి ఉన్నాయి.

భారతీయ రైల్వేల్లో 2029-30నాటికి ఇంధన డిమాండ్ 8,200 మెగావాట్లుగా ఉంటుందని అంచనా. ఇక నికరశూన్య కర్బన ఉద్గార స్థాయి సాధన దిశగా 2029-30 నాటికి పునరుత్పాదక సామర్థ్యం 30,000 మెగావాట్లుగా ఉంటుందని అంచనా. కాగా, 2023 ఫిబ్రవరి నాటికి, దాదాపు 147 మెగావాట్ల సౌరశక్తి (పైకప్పుల మీద, భూమిపైన) ప్లాంట్ల ఏర్పాటు, దాదాపు 103 మెగావాట్ల సామర్థ్యంగల పవన విద్యుత్ ప్లాంట్లు ప్రారంభించబడ్డాయి. మరోవైపు దాదాపు 2150 మెగావాట్ల పునరుత్పాదక సామర్థ్యాన్ని కూడా జోడించారు. అంతేకాకుండా భవిష్యత్ ఇంధన అవసరాల కోసం వివిధ కొనుగోలు విధానాల ద్వారా క్రమంగా విద్యుత్ సమీకరణను పెంచాలని భారతీయ రైల్వేలు నిర్ణయించాయి.

రైల్వే, కమ్యూనికేషన్స్-ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి శ్రీ అశ్వనీ వైష్ణవ్ ఇవాళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా అల్ప సంఖ్యాక వర్గాల పిల్లల సామాజిక- ఆర్థిక, విద్యా సాధికారత కోసం వారిలో విద్యను ప్రోత్సహించడం కోసం చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 16:దేశవ్యాప్తంగా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన పిల్లల సామాజిక- ఆర్థిక, విద్యాపరమైన సాధికారత కోసం వారిని విద్యలో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. ఫలితంగా, ఆయా వర్గాలలో డ్రాపౌట్ రేటును తగ్గించేందుకు ఈ చర్యలను తీసుకుంది. 1-చీ తరగతి చదువుతున్న పిల్లలకు ప్రీ- మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకాన్ని2008 జనవరిలో ఆమోదించింది. ఈ పథకం 2021-22 వరకు వర్తిస్తుంది. మెట్రిక్ అనంతర స్కాలర్ షిప్‌ను చీఎ, చీఎఎ తరగతులు, ఉన్నత వర్గాల వారి కోసం 2007 నవంబర్‌లో ప్రారంభించింది. సాంకేతిక, వృత్తివిద్యా కోర్సుల వారి కోసం 2007లో మెరిట్-కమ్- మీన్స్ స్కాలర్‌షిప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో లబ్ధి పొందారు. ఈ పథకాలన్నింటిలో 30% సీట్లను విద్యార్థునల కోసం కేటాయించారు.

పైన పేర్కొన్న వాటికి అదనంగా, నైపుణ్యాల అభివృద్ధి - వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయం - సాధికారత మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పథకాల ద్వారా ముఖ్యంగా ఆర్థికంగా బలహీనపడిన, బడుగు వర్గాలు. అల్ప సంఖ్యాక వర్గాలు సహా సమాజంలోని ప్రతి శ్రేణి సంక్షేమం, ఉద్ధరణ కోసం వివిధ పథకాలను ప్రభుత్వం అమలు చేసింది.

ఈ సమాచారాన్ని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ వెల్లడించారు.

# పార్లమెంట్‌లో విపక్షాల గొంతు నొక్కుతోన్న కేంద్రం

## - ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే :టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

నిజామాబాద్ మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): పార్లమెంట్?లో కేంద్రం విపక్షాల గొంతు నొక్కుతోందని, ఇవాళ ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్?రెడ్డి ప్రకటించారు. పారిశ్రామికవేత్తలు అదానీ, అంబానీలకు దేశ సంపద దోచి పెడుతున్నారని మండిపడ్డారు. అదానీ కుంభకోణంపై ఈడీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఢిల్లీ లో కాంగ్రెస్ నేతల అరెస్టుతో అదానీ, ప్రధాని చీకటి ఒప్పందం బయటపడిందన్నారు. అదానీ, ప్రధాని వేర్వేరు కాదు.. మోదీ చెప్పిన డబుల్ ఇంజన్ సర్కారు ఇదేనని తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలపై కాంగ్రెస్ పోరాడిందని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ, నిజామాబాద్?ను అభివృద్ధి చేసిందే కాంగ్రెస్సేనని తెలపారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ చదువుకున్న పాఠశాలలు నిర్మించింది కాంగ్రెస్సేనని గుర్తుచేశారు. తాము తెలంగాణ ఇచ్చినందుకే కేసీఆర్ సీఎం, కేటీఆర్ మంత్రి అయ్యారని తెలిపారు. 24 గంటల కరెంటు ఈ ప్రభుత్వం ఇస్తుందని నిరూపిస్తే.. దేనికైనా సిద్ధమని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. "మీరేం చేశారో.. మేమేం చేశామో చర్చకు సిద్ధమా.. బీఆర్ఎస్ చేసింది.. 30వేల వైన్ షాపులు.. 60వేల బెల్ట్ షాపులు పెట్టడం మాత్రమే. అంతకు మించి రాష్ట్రానికి బీఆర్ఎస్ చేసిందేం లేదు'' అని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# తమిళనాడు - క్రాకర్స్ గోడౌన్‌లో పేలుడు.. ఇద్దరు దుర్మరణం

చెన్నై, మార్చి 16: తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో క్రాకర్స్ గోడౌన్‌లో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఇద్దరు మహిళలు మరణించారు. నేటి ఉదయం నాగరసంపట్టి సమీపంలోని ప్రైవేట్ క్రాకర్స్ తయారీ పరిశ్రమకు చెందిన గోడౌన్‌లో పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మరణించగా. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు.

# బిజెపి పార్టీలో ఏం జరుగుతోంది..!?

## -ఈటేల ఢిల్లీ టూర్ వెనుక అంతర్యమేమిటి?

హైదరాబాద్ మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తాను రాజీనామా చేయట్లేదని క్లియర్‌కట్‌గా ఈటల చెప్పినప్పటికీ ఇప్పటికీ రూమర్స్, వార్తలు మాత్రం ఆగట్లేదు. తాజాగా ఆయన ఢిల్లీకెళ్లడంతో మరోసారి వార్తల్లో నిలిచారు. మొన్న రాజీనామా అంటూ వార్తలు రావడం.. నిన్నేమో ఈటల క్లారిటీ ఇవ్వడం.. ఇవాళ ఇలా ఢిల్లీకెళ్లడంతో ఏదో జరుగుతోందని ఆయన అభిమానులు, అనుచరులు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. హస్తిన టూర్‌లో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. ఆ తర్వాత ఒకరిద్దరు ఢిల్లీ పెద్దలతో ఈటల భేటీ అయ్యారు. అయితే.. పార్టీలో చేరికలు సంగతేంటి..? అప్పట్లో భారీగా చేరికలు ఉంటాయని చెప్పారు కదా..? ఇలా ఈటలపై ఢిల్లీ పెద్దలు ప్రశ్నల వర్షం కురిపించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈయన ఒక్కరే కాదు.. తెలంగాణ బీజేపీ నేతలపై జాతీయ నాయకత్వం తీవ్ర అసంతృప్తితోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని.. వెంటనే చేరికలు ముమ్మరం చేయాలని ఈటలను పెద్దలు ఆదేశించినట్లు సమాచారం

### ఈటల అసంతృప్తిగా ఉన్నారా..!?

పార్టీలో చేరిన నేతలకు కచ్చితంగా టిక్కెట్ హామీ ఇవ్వాలన్నది ఈటల ప్రధాన డిమాండ్ అని తెలుస్తోంది. అయితే బీజేపీలో మాత్రం ఆ పరిస్థితులు ఎప్పుడూ ఉండవట. దీంతో చేరికలు ఆలస్యవుతున్నాయ్ అని బయట టాక్ నడుస్తోంది. అసలు చేరికలకు ఒక కమిటీ ఉండటం, దానికి మళ్లీ చైర్మన్ ఉండటం అనేది ఇప్పటి వరకూ ఏ పార్టీల్లో లేదట. అలాంటిది చేరికల కోసం కమిటీ వేయడం ఏంటి..? పోనీ బీజేపీలో చేరే వాళ్లకు ఎలాంటి పదవులు, టిక్కెట్ హామీలు ఇవ్వకపోవడం ఏంటని ఈటల చాలా అసంతృప్తిగానే ఉన్నారట. అసలు కమిటీ వ్యవహారాలే తనకొద్దని చెప్పడానికే ఈ ఢిల్లీ టూర్ అని తెలంగాణ రాజకీయాల్లో టాక్ నడుస్తోంది. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఈటల ఎలా ఉన్నారు.. ఇప్పుడు చూడండి ఆయన పరిస్థితి ఎలా ఉందో..? అని బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. ఢిల్లీ నుంచి తిరిగొచ్చాక.. అక్కడేం జరిగింది..? ఈటల ఏం చేయబోతున్నారనేదానిపై ఫుల్ క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.

### పార్టీలో ఏం జరుగుతోంది..!?

ఈ మధ్య బండి సంజయ్‌పై డైరెక్టుగా మీడియా మీట్‌లు పెట్టి సొంత పార్టీ నేతలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఆయనపై లేనిపోని ఆరోపణలు సీనియర్ నేతలే చేస్తున్నారు. దీంతో అసలు తెలంగాణలో ఏం జరుగుతోంది..? పార్టీలో ఏం జరుగుతోందని ఈటలను అడిగి జాతీయ నేతలు ఆరాతీసినట్లుగా సమాచారం. మరోవైపు.. పార్టీలో ఏం జరుగుతోందో తెలియక కమలం పార్టీ క్యాడర్ అయోమయంలో పడిపోయింది. దీంతో తెలంగాణలో పరిస్థితులను చక్కబెట్టడానికి త్వరలోనే జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సునీల్ బన్సల్ ఇద్దరూ పర్యటిస్తారని తెలియవచ్చింది.మొత్తానికి చూస్తే.. తెలంగాణ బీజేపీపై జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి పెడితే తప్ప పరిస్థితులు దారికొచ్చేలా లేవని స్పష్టంగా అర్థమవుతోంది. ఢిల్లీ నుంచి ఈటల మీడియా మీట్ పెట్టి ఏం చెబుతారు..? రాష్ట్ర కమలనాథులపై బీజేపీ పెద్దలు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

# రక్షణ పరికరాల కోసం నిర్వహించే తనిఖీ ప్రక్రియను సరళీకృతం చేయడంపై వర్క్‌షాప్

న్యూఢిల్లీ, మార్చి 16:రక్షణ పరికరాల కోసం నిర్వహించే తనిఖీ ప్రక్రియను సరళీకృతం చేయడం అనే అంశంపై రక్షణ మంత్రిత్వ శాఖ సేకరణ విభాగం ఈరోజు ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. న్యూఢిల్లీలోని మానేక్షా సెంటర్‌లో వర్క్‌షాప్ జరిగింది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అనుసరించాల్సిన విధానంపై సంబంధిత వర్గాల నుంచి రక్షణ మంత్రిత్వ శాఖ సలహాలు, అభిప్రాయాలు స్వీకరించింది. సాయుధ దళాలలోకి ప్రవేశించడానికి ముందు రక్షణ పరికరాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి అనుసరించాల్సిన విధానంపై వర్క్‌షాప్ లో చర్చించారు.రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అర్మానే రక్షణ పరికరాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి నిర్వహిస్తున్న విధానం సరళీకృతంగా నిర్వహించాలని అన్నారు. సరళీకృత ట్రయల్ ప్రాసెస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రక్షణ మంత్రిత్వ శాఖ, త్రివిధ దళాలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు, పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖ నిపుణులు వర్క్‌షాప్ కు హాజరయ్యారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్ (ఆఆఖ), రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థలు,డిజిక్యూఏ, డిజిఎక్యూఏ,సెమిలాక్, ఏసీఈ అఇఓఎంఅ వంటి వివిధ సంస్థల ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏసీబీ కోర్టు సంచలన తీర్పు

## -లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జీహెచ్ఎంసీ ఆఫీసర్ రాజశ్రీకి రెండేళ్లు జైలు శిక్ష

## - రూ.10 వేలు జరిమానా

హైదరాబాద్ మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్): ఏసీబీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 2012లో రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ సెక్షన్ ఆఫీసర్ రాజశ్రీకి రెండేళ్లు జైలు శిక్ష విధించినట్లు ఏసీబీ కోర్టు తెలిపింది. ఆమెకు రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఏసీబీ కోర్టు పేర్కొంది. అప్పట్లో ఈ ఘటన సంచలనానికి దారి తీసింది.మరోవైపు.. నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలజారీకి సంబంధించి విజిలెన్స్ విచారణకు జీహెచ్ఎంసీలోని కేంద్ర కార్యాలయ అధికారులు పూర్తిస్థాయి వివరాలు ఇవ్వడంలేదు. సరైన పత్రాలు లేకుండా నగరంలోని 15 మీసేవా కేంద్రాల నుంచి 25,743 నకిలీ జనన/మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్టు అధికారులు గుర్తించారు. నూతన సాఫ్ట్‌వేర్‌లో ఇన్‌స్టంట్ అప్రూవల్ ఆప్షన్ వల్లే అక్రమాలు జరిగినట్టు దాదాపుగా నిర్ధారణ అయింది. అయితే మొత్తం వ్యవహారంలో మీ సేవ కేంద్రాల పాత్ర ఎంత, జీహెచ్ఎంసీఅధికారులు, ఉద్యోగులకు సంబంధముందా అన్నది తేల్చేందుకు అటు పోలీసులు, ఇటు విజిలెన్స్ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈక్రమంలోనే కేంద్ర కార్యాలయంలోని నాలుగో అంతస్తులో ఉన్న సంబంధిత విభాగానికి విజిలెన్స్ అధికారులు ఇప్పటికే రెండు, మూడు పర్యాయాలు వచ్చారు. అయినా పూర్తిస్థాయి సమాచారం ఇవ్వడం లేదని విజిలెన్స్ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల యాంత్రీకరణ

న్యూఢిల్లీ, మార్చి 16: దేశవ్యాప్తంగా 63,000 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఏసి), /లార్జ్ ఏరియా మల్టీ-పర్పస్ సొసైటీలు (ఎల్ఏఎంపిఎస్)/ రైతు సేవా సంఘాలు (ఎఫ్ఎస్ఎస్)ల కంప్యూటరైజేషన్ కోసం 2,516 కోట్ల రూపాయల ఖర్చుతో పథకం అమలు జరుగుతోంది. కేంద్ర ప్రాయోజిత పథకంగా ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి 2022 జూన్ 29న జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆర్థిక వ్యవహారాల కమిటీ (అఅఇఅ) సమావేశం ఆమోదం తెలిపింది.

54,752 పిఏసి / ఎల్ఏఎంపిఎస్ / ఎఫ్ఎస్ఎస్ ల కంప్యూటరీకరణ కోసం రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ప్రతిపాదనలు అందాయి. హార్డ్‌వేర్ సేకరణ, పాత సమాచారాన్ని డిజిటలైజేషన్ చేయడం, సపోర్ట్ సిస్టమ్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం తన వాటాగా 201.18 కోట్లు విడుదల చేసింది. ప్రాజెక్టు అమలు జరుగుతున్న తీరు పరిశీలించడానికి నాబార్డ్ కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్లు ఏర్పాటు చేసింది. . నాబార్డ్ ఎంపిక చేసిన నేషనల్ లెవల్ ప్రాజెక్ట్ సాఫ్ట్‌వేర్ వెండర్ (ఔఒఖూఎ) సాఫ్ట్‌వేర్ ను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది.

పని చేస్తున్న అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను ఈఆర్పీ (ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) ఆధారిత సాధారణ సాఫ్ట్‌వేర్ పరిధిలోకి తీసుకు వచ్చి వాటిని రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా నాబార్డ్‌తో అనుసంధానించడానికి ఈ ప్రాజెక్టు రూపొందింది. దీనివల్ల రుణాలు వసూలు అవుతున్న తీరు పరిశీలించడానికి, సమన్వయం సాధించడానికి ఈ ప్రాజెక్ట్ వీలు కల్పిస్తుంది.

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు తమ కార్యక్రమాల పరిధిని విస్తరించి మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీలుగా అభివృద్ధి సాధించడానికి వీలు కల్పించే మోడల్ బై-లాస్‌ను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సంబంధిత వర్గాలతో చర్చించి సహకార మంత్రిత్వ శాఖ రూపొందించింది. తమ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు మోడల్ బై-లాస్ ఆమోదం పొందేలా చూడడానికి 05.01.2023న అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు సహకార మంత్రిత్వ శాఖ మోడల్ బైలాలు పంపింది. పాడి పరిశ్రమ, చేపల పెంపకం, ఆహార ధాన్యాల నిల్వ, ఎల్పీజీ /సిఎన్జీ /పెట్రోల్/డీజిల్ పంపిణీదారు, సాధారణ సేవా కేంద్రాలు, చౌక ధరల దుకాణాలు, గ్రామాల్లో నీటిపారుదల, వ్యాపారం వంటి 25 పైగా వ్యాపార కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన విధానం వల్ల అవకాశం కలుగుతుంది. ఖంఅూ ద్వారా ఎరువులు, విత్తనాలు మొదలైన ఇన్‌పుట్‌లను అందించడంతో సహా మోడల్ బైలాస్‌లో పేర్కొన్న అన్ని కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు జాతీయ సాఫ్ట్‌వేర్ సహకరిస్తుంది. .

అయితే, వ్యవసాయ రుణాల మాఫీ సహకార మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాదు.

# "సమీకృత ఆరోగ్యానికి సమగ్ర, సహకార మరియు బహుళ రంగాల విధానం' అనే అంశంపై సీ ఐ ఐ భాగస్వామ్య సదస్సు

న్యూఢిల్లీ, మార్చి 16:"ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" అనే దార్శనికతను సంపూర్ణమైన మరియు సమగ్రమైన పర్యావరణ మరియు ప్రకృతి అనుకూలమైన విధాన నిర్ణేత వాతావరణంతో సాకారం చేయడంలో భారతదేశం ముందంజ వేయాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రపంచ ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం మన వసుధైవ కుటుంబం భావన తో దానిని సంధానం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ నాయకత్వంలో, విశ్వవ్యాప్త ఆమోదయోగ్యతతో వాణిజ్యపరంగా లాభసాటిగా ఉండే వినూత్న పరిశోధన మరియు సాంకేతిక మద్దతుతో కూడిన పరిష్కారాలలో నాయకత్వం వహించడానికి భారత దేశానికి బలమైన రాజకీయ సంకల్పం ఉంది". కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (అఎఐ) భాగస్వామ్య సదస్సు 2023లో 'ఒక ఆరోగ్యం: సమీకృత ఆరోగ్యానికి సమగ్ర, సహకార మరియు బహుళ రంగాల విధానం' అనే అంశంపై నేడు ప్రసంగిస్తూ కేంద్ర ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ విషయాన్ని తెలిపారు.

"ఒకే భూమి, ఒక ఆరోగ్యం దృష్టి చురుకైన ప్రపంచ సహకారంతో మాత్రమే వాస్తవమవుతుంది, ఇక్కడ దేశాలు తమ గురించి మాత్రమే ఆలోచించకుండా, సామూహిక ప్రపంచ ఫలితాల గురించి ఆలోచించాలి." డాక్టర్ మాండవ్య చెప్తూ "ఒక దేశం యొక్క ఆరోగ్యం మరియు శ్రేయస్సు మరొక దేశంపై ప్రభావం చూపుతుంది కాబట్టి ఆరోగ్య రంగాన్ని ఒక దేశానికి పరిమితం చేయలేము. మనం ఒకరి తో మరొకరు ఆధారపడే పరస్పర ఆధారిత ప్రపంచంలో జీవిస్తున్నాము, దీనిలో కేవలం దేశాలు మాత్రమే కాకుండా మానవ ఆరోగ్యం సమానంగా ప్రభావితమవుతుంది. అలాగే చుట్టుపక్కల పర్యావరణం మరియు జంతువుల ఆరోగ్యం కూడా ప్రభావితమవుతుంది. ప్రపంచ మహమ్మారి తో ఏ దేశం ప్రతికూల పరిణామాల నుండి మరే దేశం రోగనిరోధక శక్తిని కలిగి ఉండాలదని మన చర్యలు మన పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై ప్రభావం చూపుతాయని నిరూపించింది. అందువల్ల మనల్ని మనం రక్షించుకోవడం మాత్రమే కాకుండా, మన చర్యల ఫలితంగా మనం సహజీవనం చేసే పర్యావరణాన్ని రక్షించే విధంగా చూసుకోవడం మానవ జాతిగా మన సమిష్టి బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం'' యొక్క దార్శనికత తో మన చర్యలు మరియు పర్యావరణ అనుకూల విధానాల యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా దృష్టికి తీసుకువస్తుంది, అని ఆయన వివరించారు.

దేశీయ పరిశోధనలు మరియు సాంప్రదాయ చికిత్సల సంపదలో భారతదేశం యొక్క ప్రముఖ పాత్రను ప్రశంసిస్తూ, డాక్టర్ మాండవియ ప్రతి దేశం "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" అనే స్ఫూర్తి తో తనదైన స్వంత నమూనాను కలిగి ఉండవచ్చని హైలైట్ చేశారు. అయితే మన నమూనాలను మెరుగుపరచుకోవడం మరియు మన సమిష్టి చర్యలు మనం నివసించే వర్తమాన ప్రపంచం కంటే ఆరోగ్యకరమైన భావి ప్రపంచాన్ని సృష్టించేందుకు ఒకరితో ఒకరు సమన్వయంతో పనిచేయడం కోసం ఒకరి ఉత్తమ అభ్యాసాల నుండి మరొకరు నేర్చుకోవడం చాలా ముఖ్యం, అని ఆయన అన్నారు. . ఇంకా, ఆరోగ్య మంత్రి మాట్లాడుతూ "సమగ్ర వైద్యం అనే భారతదేశ నమూనా దీనికి ఒక ఉదాహరణ, ఇక్కడ భారతదేశంలో అంతర్లీనంగా ఉన్న ఆయుర్వేదం యొక్క సాంప్రదాయిక సూత్రాలను కలుపుకొని స్వస్థత పై దృష్టి సారించి ఆధునిక వైద్యాన్ని సమీకృతం చేస్తుంది."

ఆయుష్మాన్ భారత్ పథకం వంటి కార్యక్రమాల పురోగతిని మరియు ఇప్పుడు పబ్లిక్ డిజిటల్ గుడ్‌గా భాగస్వామ్యం చేయబడిన కో-విన్ ప్లాట్‌ఫారమ్ విజయాన్ని ప్రశంసిస్తూ, ఆరోగ్యాన్ని 'సేవ' అంటే ఇతరులకు చేసే సేవ అని డాక్టర్ మాండవ్య నొక్కిచెప్పారు. ఆరోగ్య మంత్రి కూడా దేశంలోని పరిశోధనా సంస్థలపై తనకున్న విశ్వాసాన్ని ధృవీకరిస్తూ, పరిశోధనకు దోహదపడేలా విద్యాసంస్థలు, ప్రైవేట్ రంగాల భాగస్వామ్యం మరియు ప్రమేయాన్ని చొరవను కోరారు. జన్ ఔషధి కేంద్రాలు, ఆయుష్మాన్ భారత్ గొడుగు ద్వారా యూ హెచ్ సీ మరియు వైద్య కళాశాలలోనే నర్సింగ్ కళాశాలల సహస్థానం ద్వారా అందుబాటులో ఉన్న వనరుల లభ్యత వినియోగం మరియు శ్రేణిని మెరుగుపరుస్తుంది, ఉదాహరణకు రోగి పడక వద్దే బోధించే అవకాశాలు, మరియు భారతదేశంలోని నర్సింగ్ కమ్యూనిటీకి ప్రోత్సాహాన్ని అందించడం, సరసమైన మందులను అందించడం వంటి వివిధ కార్యక్రమాల ద్వారా దేశంలో ఆరోగ్య సంరక్షణను పెంపొందించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి మరియు కార్యక్రమాలను ప్యానలిస్టులు ప్రశంసించారు. ప్యానలిస్ట్‌లు 'ఒక భూమి, ఒకే ఆరోగ్యం' యొక్క దార్శనికతను మార్గనిర్దేశకంగా ప్రశంసించారు, ఇది జ్ఞానం మరియు జవాబుదారీతనం యొక్క వివేకాన్ని మిళితం చేస్తుంది, దీనిలో ఆర్ అండ్ డి మరియు తయారీ వైద్య ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థలోని ప్రతి లబ్దిదారు వారి ఫలితాలకు బాధ్యత వహిస్తారు. దేశం యొక్క శాస్త్రీయ జ్ఞానం మరియు సామర్థ్యాలపై ప్రభుత్వానికి ఉన్న విశ్వాసాన్ని కూడా వారు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ ట్రెహన్, సీ ఐ ఐ హెల్త్‌కేర్ కౌన్సిల్, ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్, గ్లోబల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండియా, డా. రాజేష్ జైన్, ఉ మేనేజింగ్ డైరెక్టర్, సీ ఐ ఐ నేషనల్ కమిటీ ఆన్ బయోటెక్నాలజీ, పెనేసియా బయోటెక్ లిమిటెడ్ మరియుడాక్టర్ సుచిత్రా ఎల్లా, సీ ఐ ఐ సదరన్ రీజియన్ ఛైర్‌పర్సన్, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు మరియూ ఎం డీ ప్యానలిస్టులుగా పాల్గొన్నారు.

# 'హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్ ఇన్ మిలిటరీ ప్లాట్‌ఫారమ్' అనే అంశంపై వర్క్‌షాప్

న్యూఢిల్లీ, మార్చి 16:'హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్ ఇన్ మిలిటరీ ప్లాట్‌ఫారమ్' అనే అంశంపై ఏర్పాటైన రెండు రోజుల వర్క్‌షాప్‌ను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ 2023 మార్చి 15న న్యూఢిల్లీలో ప్రారంభించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ( డిఆర్‌డిఓ) కి అనుబంధంగా పనిచేస్తున్న డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజియాలజీ అండ్ అలైడ్ సైన్సెస్ (ఆఎఖయా) ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించింది.

'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రక్షణ రంగంలో హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్ (ఊఈఇ)ని శాస్త్రీయంగా అమలు చేయడం కోసం అనుసరించవలసిన ప్రణాళిక, విధానాలు రూపొందించడం లక్ష్యంగా ఈ వర్క్‌షాప్ ఏర్పాటయింది. రక్షణ రంగంలో మానవ వనరులు, మానవ సామర్థ్యాలను సమర్థవంతంగా, సురక్షితంగా ఉపయోగించుకోవడం ఈ అంశంలో ఉన్న పరిమితులను గుర్తించి దీనికి అనుగుణంగా సాధనాలు, వ్యవస్థల రూపకల్పనకు హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్ ఉపయోగపడుతుంది.

రక్షణ రంగం అవసరాలు గుర్తించి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అవసరమైన పరికరాలు, వ్యవస్థలు అభివృద్ధి చేయడానికి డిజైన్‌ల దశలో హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్ ని ఉపయోగించాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. సుదీర్ఘ యుద్ధాలు, స్వల్ప వ్యవధి ప్రత్యేక కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని అన్ని రక్షణ వ్యవస్థల సహకారంతో హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్ అమలు చేయడం కోసం సమగ్ర ద్వారా విధానం , వ్యవస్థలను రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.

డిఆర్‌డిఓ ఛైర్మన్, రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి శాఖ కార్యదర్శి డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ ఉత్పత్తి, అభివృద్ధి కార్యక్రమాల్లో హెచ్ఎఫ్ఇని అమలు చేయడానికి డిఆర్‌డిఓ తీసుకున్న కార్యక్రమాలను వివరించారు.

కేవలం భారతీయ సైనికుల వినియోగం కోసం మాత్రమే కాకుండా ఎగుమతి చేయడానికి వీలుగా ఉత్పత్తులు జరుగుతాయన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రక్షణ పరికరాలకు స్వయంప్రతిపత్తి కల్పించడానికి చర్యలు అమలు జరుగుతున్న సమయంలో హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

భవిష్యత్ రక్షణ సాంకేతికతలపై పనిచేస్తున్నడిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్స్, డిఆర్‌డిఓ ప్రధాన కార్యాలయం, ప్రయోగశాలలకు చెందిన డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు; స్ట్రాటజిక్ ప్లానింగ్, ఆర్మీ డిజైన్ బ్యూరో, ఆర్మర్డ్ కార్ప్స్, ఇన్‌ఫాంట్రీ, వార్‌షిప్ డిజైన్ బ్యూరో, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రతినిధులు, రక్షణ పరిశ్రమలు, డిఫెన్స్ పిఎస్‌యుల సీనియర్ అధికారులు వర్క్‌షాప్‌కు హాజరవుతున్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.... !

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, మార్చి 16 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో ఏప్రిల్ 3 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు పటిష్టమైన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై విద్య, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 3 నుండి 13 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు.

జిల్లాలో పరీక్షల నిర్వహణకు 118 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉ. 9.30 నుండి మ. 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని, వేసవి దృష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

### పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్

బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, టాయిలెట్స్, సరైన వెలుతురుకు లైట్లను ఏర్పాటు చేయాలని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని , విద్యార్థులు పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయంలోగా చేరుకునేలా చూడాలన్నారు.

పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా రూట్ల వారిగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్షల నిర్వహణలో ఆయా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

పదవ తరగతి పరీక్షల నిర్వహణకు గాను జిల్లాలో 118 పరీక్ష కేంద్రాలను, 26 స్టోరేజ్ పాయింట్లను ఏర్పాటు చేశామని, 5గురు ఫ్లయింగ్ స్క్వాడ్లను, 18 మంది రూట్ ఆఫీసర్లను,118 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 118 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, ఒక అడిషనల్ డిపార్ట్మెంటల్ అధికారిని,సుమారు 1100 మంది ఇన్విజిలేటర్లను నియామకం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్ కలెక్టర్కు వివరించారు.

పరీక్షలకు 21,389 మంది రెగ్యులర్ , 24 మంది ప్రైవేట్,1131 మంది ఒకేషనల్ అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ విజయ, అసిస్టెంట్ ఎగ్జామినేర్ మణిదీప, డి సి ఈ బి సెక్రటరీ లింబాజీ, జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ కవిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని విధాల సన్నద్ధం చేయాలని కోరారు. ఆయా సబ్జెక్టు టీచర్లు ప్రధానోపాధ్యాయులు యూనిటీగా కృషి చేస్తే వంద శాతం ఫలితాలను సాధించవచ్చన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను కొనసాగించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రాజేష్, జిల్లా విద్యా శాఖ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ విజయ, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఇండియా ఆవిష్కరణ

న్యూఢిల్లీ, మార్చి 16:డీప్ టెక్ నహా నన్ రైజ్ రంగాలను ప్రోత్సహించేందుకు 2022-23 బడ్జెట్ లో థీమాటిక్ ఫండ్స్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాక, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (ఎంఇఐటివై) డీప్ టెక్ స్టార్ట్ అప్ లతో సహా టెక్నాలజీ స్టార్టప్ లకు మద్దతు ఇవ్వడానికి అనేక పథకాలు / కార్యక్రమాలను ప్రారంభించింది.

నాస్కామ్ వ్యూహాత్మక నివేదిక 2023 ప్రకారం, మొత్తం టెక్నాలజీ స్టార్టప్ ల సంఖ్య 27,000, వీటిలో 3,200+ డీప్ టెక్ స్టార్టప్ లు(దీ12%). డీప్ టెక్ స్టార్టప్‌లలో క్యాపిటల్-ఇంటెన్సివ్ గ్రోత్ అవసరం కాబట్టి, ట్యాక్స్ ఇన్సెంటివ్(లు), ఇన్వెస్టర్ కనెక్షన్, కన్స్యూమర్ అండ్ సప్లయర్ కనెక్ట్, సాఫ్ట్ ల్యాండింగ్‌తో గ్లోబల్ ఔట్రీచ్, దీర్ఘకాలిక స్థిరత్వం వంటి అనేక సవాళ్లు కూడా ఎదురవుతున్నాయి. దేశంలో టెక్నాలజీ ఆధారిత స్టార్టప్-ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ ను ప్రోత్సహించడానికి, కొత్త, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ప్రేరణ ఇవ్వడానికి ఎంఈఐటివై అనేక క్రియాశీల, ముందస్తు , గ్రేడెడ్ చర్యలను చేపట్టింది. ఈ క్రియాశీల విధానం నిరంతర అడ్డంకులను అధిగమించడం ద్వారా మొత్తం టెక్ స్టార్టప్ అభివృద్ధి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి రూపొందించిన స్థాపిత ఉత్తమ పద్ధతుల నుండి నిర్మితమవుతుంది. కొన్ని ప్రధాన కార్యక్రమాలు క్రింద వివరించబడ్డాయి:

టైడ్ 2.0 పథకం: ఐఓటీ, ఏఐ, బ్లాక్ చైన్, రోబోటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ఉపయోగించి ఐసిటి స్టార్టప్ లకు మద్దతు ఇవ్వడంలో నిమగ్నమైన ఇంక్యుబేటర్లకు ఆర్థిక, సాంకేతిక మద్దతు ద్వారా టెక్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ను ప్రోత్సహించడానికి టెక్నాలజీ ఇంక్యుబేషన్ అండ్ డెవలప్ మెంట్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్స్ (టైడ్ 2.0) పథకాన్ని 2019 సంవత్సరంలో ప్రారంభించారు. ఉన్నత విద్యా సంస్థలు, ప్రముఖ ఆర్ అండ్ డి సంస్థలలో ఇంక్యుబేషన్ కార్యకలాపాలను ప్రోత్సహించే లక్ష్యంతో మూడంచెల నిర్మాణం ద్వారా 51 ఇంక్యుబేటర్ల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఐదేళ్ల కాలంలో మొత్తం రూ.264 కోట్ల వ్యయంతో సుమారు 2,000 టెక్ స్టార్టప్ లకు ఇంక్యుబేషన్ సపోర్ట్ లభిస్తుంది.

డొమైన్ స్పెసిఫిక్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్: స్వయం సమృద్ధిని పెంపొందించడానికి, కొత్త , అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలను ఆక్రమించడానికి, సామర్థ్యాలను సృష్టించడానికి జాతీయ ఆసక్తి ఉన్న వివిధ రంగాలలో 26 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఇ) లను ఎంఈఐటివై రూపొందించి అమలు చేసింది. ఈ డొమైన్ స్పెసిఫిక్ సీఓఈలు ఇన్నోవేషన్ ను ప్రజాస్వామ్యీకరించడం, ప్రోటోటైప్ ల సాకారం ద్వారా భారత్ ను ఇన్నోవేషన్ హబ్ గా మార్చడంలో సహాయకారిగా పనిచేస్తాయి.

సమృద్ధ్ స్కీమ్: సాఫ్ట్ వేర్ ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్ లను మరింత ఎంపిక చేయడానికి ,వేగవంతం చేయడానికి ప్రస్తుత ,రాబోయే యాక్సిలరేటర్లకు మద్దతు ఇచ్చే లక్ష్యంతో ప్రభుత్వం ఆగస్టు 2021 లో 'స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ఆఫ్ మెయిటీ ఫర్ ప్రొడక్ట్ ఇన్నోవేషన్, డెవలప్మెంట్ అండ్ గ్రోత్ (ఎస్ఏఎంఆర్ఐడిహెచ్)' ను ప్రారంభించింది. ఈ పథకానికి మూడేళ్ల కాలపరిమితికి రూ.99 కోట్లు ఖర్చవుతుంది. సమృద్ధ్ పథకం కింద మొత్తం 300 స్టార్టప్ లకు చేయూతనివ్వనున్నారు.

నెక్స్ట్ జనరేషన్ ఇంక్యుబేషన్ స్కీమ్ (ఎన్ జిఐఎస్): సాఫ్ట్ వేర్ ప్రొడక్ట్ ఎకోసిస్టమ్ కు మద్దతు ఇవ్వడానికి, నేషనల్ పాలసీ ఆన్ సాఫ్ట్ వేర్ ప్రొడక్ట్ (ఎన్ పి ఎస్ పి) 2019 లో గణనీయమైన భాగాన్ని పరిష్కరించడానికి ఎన్ జిఐఎస్ ఆమోదించబడింది. అగర్తలా, భిలాయ్, భోపాల్, భువనేశ్వర్, డెహ్రాడూన్, గౌహతి, జైపూర్, లక్నో, ప్రయాగ్రాజ్, మొహాలీ/ చండీగఢ్, పాట్నా, విజయవాడ వంటి 12 ప్రాంతాల్లో ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. రూ.95.03 కోట్ల బడ్జెట్ వ్యయంతో 3 సంవత్సరాల కాలంలో ద్వితీయ,తృతీయ శ్రేణి నగరాల్లోని 300 టెక్ స్టార్టప్ లకు రుణాలు అందించాలని ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది. ఇంటర్నేషనల్ పేటెంట్ ప్రొటెక్షన్ ఇన్ ఇ అండ్ ఐటి (సిప్-ఇఐటి) పథకానికి మద్దతు: "సపోర్ట్ ఫర్ ఇంటర్నేషనల్ పేటెంట్ ప్రొటెక్షన్ ఇన్ ఇ అండ్ ఐటి (సిప్-ఇఐటి) అనే పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది, ఇది ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి , గ్లోబల్ ఐపి విలువ, సామర్థ్యాలను గుర్తించడానికి భారతీయ ఎంఎస్ ఎంఇలు , స్టార్టప్ ల అంతర్జాతీయ పేటెంట్ ఫైలింగ్ ను ప్రోత్సహిస్తుంది. ఈ పథకం కింద అందించే రీయింబర్స్మెంట్ ఒక్కో ఆవిష్కరణకు గరిష్టంగా రూ.15 లక్షల వరకు లేదా పేటెంట్ దరఖాస్తు దాఖలు, ప్రాసెసింగ్ కు అయ్యే మొత్తం ఖర్చులో 50 శాతం ఏది తక్కువైతే అది మంజూరు చేస్తారు.

జెనెసిస్ (జెన్-నెక్స్ట్ సపోర్ట్ ఫర్ ఇన్నోవేటివ్ స్టార్టప్స్): ఉపాధి, ఆర్థిక ఉత్పాదనల వృద్ధికి దారితీసే అంశాల ఆధారంగా డిజిటలైజేషన్ ను ప్రోత్సహించడానికి స్టార్టప్స్, , ప్రభుత్వం, కార్పొరేట్ల మధ్య సహకార భాగస్వామ్యానికి ప్రాధాన్యమిస్తూ టైర్-2, టైర్-3 నగరాల్లో విజయవంతమైన స్టార్టప్ లను కనుగొనడానికి, మద్దతు ఇవ్వడానికి, పెంచడానికి ,తయారు చేయడానికి ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (ఎంఈఐడిజిటల్ ఇండియా-జెనెసిస్ అనే గొడుగు కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఈఐటీవై) సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఈ రోజు లోక్ సభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం లో ఈ వివరాలు తెలిపారు.

# వివిధ పథకాల లబ్దిదారులకు స్పీకర్ పోచారం చెక్కుల పంపిణీ



నిజామాబాద్, మార్చి 16: మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం రోజున హాజరై యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ?..భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ఏ ఒక్క నియోజక వర్గానికి మంజూరు చేయని,11 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను సీఎం కేసీఆర్ బాన్సువాడ నియోజకవర్గానికి మంజూరు చేశారని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి కోటగిరి, పోతంగల్ మండలంలోని 13 గ్రామాలకు చెందిన టు బి హెచ్ ఇండ్ల లబ్ధిదారులకు స్పీకర్ చేతుల మీదుగా సుమారు రూ"లు 4.5 కోట్ల బిల్లులను ఆన్లైన్,నగదు, చెక్కుల రూపంలో పంపిణీ చేశారు.

. సీఎం కేసీఆర్ సహకారంతో బాన్సువాడ నియోజక వర్గానికి 11 వేల డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. మరోమారు సీఎం కేసీఆర్ సహకారంతో సుమారు 4వెల ఇండ్లు బాన్సువాడ నియోజక వర్గానికి మంజూరు కానున్నాయని అన్నారు. సొంత స్థలం ఉన్న వారికి త్వరలో 3 లక్షల పథకం ద్వారా సింగిల్ బెడ్ రూమ్ నిర్మించుకునే పథకం ప్రారంభం కాబోతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు మూడు విడుతలుగా నేరుగా లబ్ధిదారుని ఖాతాలలో నగదు 1లక్ష రూ''లు జమ పై తుందన్నారు. రైతుల కోరిక మేరకు మరో విడత నిజాంసాగర్ నీటిని సరఫరా చేస్తామన్నారు. యాసంగి వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు సిద్ధం చేయాలని వారికి సూచించారు. మద్నూర్ నుండి వయా పోతంగల్,కోటగిరి,రుద్రూర్ బోధన్ వరకు నేషనల్ హైవే మంజూరు కావడం త్వర లో ఈ హైవే పనులు కూడా ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఉమ్మడి కోటగిరి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గ్రామ సమన్వయ కమిటీ సభ్యులతో స్పీకర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇప్పటివరకు మండలానికి మంజూరైన నిధులపై జరుగుతున్న అభివృద్ధి వనుల విషయాలు,త్వరలో ప్రారంభమయ్యే సింగల్ బెడ్రూం పథకం,జీప్లస్ టు ఇండ్ల నిర్మాణం గూర్చి కమిటీ సభ్యుతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శంకర్ పటేల్,హౌసింగ్ డీ.ఈ నాగేశ్వర్ రావు,జిల్లా, మండల కో ఆప్షన్ సభ్యులు సీరాజుద్దీన్,ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అబ్దుల్ హమీద్,సర్పంచ్ ఫోరం మండల కన్వీనర్ పత్తి లక్ష్మణ్,మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎజాజ్ ఖాన్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్ధు, విలేజ్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కులకర్ణి ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలుఅధికారులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభూమి ఆక్రమణకు కుట్ర

### నా కొడుకు ఆత్మహత్యాయత్నానికి కారకుడు సర్పంచ్
### -నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులుపై కఠిన చర్యలు తీసుకోవాలి
### - విలేకరుల సమావేశంలో బాధితుని తల్లిదండ్రులు పోలెబోయిన వెంకన్న, సరోజిని




ఖమ్మం,మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): పట్టా, పాస్ పుస్తకం కలిగి గత 15 సంవత్సరాలుగా అనుభవం లో ఉన్నటువంటి భూమిని ఆక్రమించుకునేందుకు దేవాలయం, ఇతర కారణాల పేరుతో నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులు బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ.. అవమానకరంగా నోటికొచ్చినట్లు దూషించి నా కొడుకు ఆత్మహత్యాయత్నానికి కారకుడైన సర్పంచ్ పై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఉపేందర్ తలిదండ్రులు పోలెబోయిన వెంకన్న, సరోజినిలు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..నాయకన్ గూడెం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న మేము నాలుగు కుంటల భూమిలో ఇల్లు కట్టుకుందామనుకుంటున్న సమయంలో ఆ భూమిని ఆక్రమించుకునేందుకు ఎటువంటి ఆధారాలు లేకపోయినా సర్పంచ్ కాసాని సైదులు గుడి పేరుతో, ఇతర కారణాలతో బెదిరింపులకు పాల్పడుతూ దౌర్జన్యంగా ఆడవారు అనేది కూడా చూడకుండా నానా బూతులు తిడుతుంటే విన్న మా కొడుకు పోలెబోయిన ఉపేందర్.. సర్పంచ్ దూషణలకు తట్టుకోలేక నా ఆత్మహత్యకు సర్పంచ్ కాసాని సైదులే కారణమని పురుగుల మందు తాగి ఆ వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేశాడు. ప్రస్తుతం ఉపేందర్ ఖమ్మం ప్రయివేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. దీనంతటికీ కారకుడైన సర్పంచ్ పై జిల్లా అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకొని అతను అక్రమంగా ఆక్రమించుకున్న భూములను, స్థలాలను గుర్తించి, మా భూమి మీదకు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే పేరు చెప్పి ఆయనకు తెలియకుండానే ఇటువంటి ఆక్రమణలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో పోలెబోయిన లింగయ్య, గడ్డం మురళి, బాల్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయాల్లో సైతం యోగాను ఆచరించడమే మంచి ఆరోగ్యానికి చక్కని మార్గం : ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 16:నేటి వేగవంతమైన పని షెడ్యూల్స్, కూచున్న చోటు నుంచి కదలని జీవన శైలి నేపథ్యంలో కార్యాలయాల్లో కూడా విరామసమయంలో యోగా ఆచరించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రోత్సహిస్తున్నారు.

కార్పొరేట్ కార్యాలయాలు, నిరంతరం శ్రమించి పని చేసే వారు యోగా చేయడాన్ని ప్రోత్సహిస్తూ "వై-బ్రేక్" పేరిట ఆయుష్ శాఖ మంత్రి శ్రీ శర్బానంద సోనోవాల్ ఒక నిముషం నిడివి గల వీడియో విడుదల చేయడంపై స్పందిస్తూ "వేగవంతమైన పని పరిస్థితులు, కూచున్న చోటు నుంచి కదలని జీవన శైలులు ప్రత్యేక సవాళ్లను మన ముందుకు తెస్తున్నాయి. ఆరోగ్యంగా ఉండడానికి ఏకైక మార్గం యోగా ఆచరించడమే" అని ప్రధానమంత్రి ట్వీట్ చేశారు.

# పంట నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా సాగునీటి సరఫరా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం,మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో పంట నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా సాగునీటి సరఫరా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో నీటిపారుదల, వ్యవసాయ శాఖ అధికారులతో ఎస్ఎస్పి ద్వారా సాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటి విడుదలపై కార్యాచరణ సమర్పించాలన్నారు. బీబీసీ క్రింద ఎక్కువగా ఆరుతడి పంటలు ఉన్నట్లు, ఈ పంటలకు ఇప్పటికే నాలుగు నుండి ఐదు తడులకు నీరందించినట్లు ఆయన అన్నారు. బోనకల్ మండలం నారాయణపురం, ఆళ్లపాడు, గోవిందాపురం గ్రామాల్లో పంట పాక్షికంగా దెబ్బతిన్నట్లు, నష్ట నివారణకు నీటి విడుదల చేయాలన్నారు. చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెక్టార్ల వారిగా ప్రణాళిక చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖచే గుర్తించిన గ్రామాల్లోని



సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సత్తుపల్లి, తల్లాడ, వైరా తదితర ప్రాంతాలకు నీరందించినట్లు, ఇప్పుడు సమస్యలు లేవన్నారు. పంట కోతకు వచ్చిన ప్రాంతాలు, ఎంతమేర విస్తీర్ణం పూర్తి వివరాలతో వ్యవసాయ శాఖ వారు నివేదిక ఇవ్వాలని, ఈ నివేదికను బట్టి నీటి సరఫరా ఆవశ్యకతను గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఏ ఏ చోట్ల పంటలు ఏ పరిస్థితుల్లో ఉన్నాయి, ఎక్కడ ఎప్పుడు నీటి అవసరం వుందనే దానిపై సైంటిఫిక్ గా ప్రణాళిక చేపట్టి, పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. రైతులు ఆందోళన చెందకుండా నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, నీటిపారుదల సిఇ శంకర్ నాయక్, ఎస్ఇ లు, ఆనంద్ కుమార్, నర్సింగ రావు, ఇఇ లు శ్రీనివాస చారి, ఎం. వెంకటేశ్వర్లు, అననీయ, రామకృష్ణ, వ్యవసాయ శాఖ ఎడి లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ల విధుల నిర్వహణలో రైటర్ల పాత్ర కీలకం

## –జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ స్టేషన్ల విధుల నిర్వహణలో రైటర్ల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లాలోని వివిధ



పోలీస్ స్టేషన్లకు చెందిన రైటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ల విధుల నిర్వహణలో రైటర్ల పాత్ర కీలకమన్నారు. ప్రతి కేసు విషయంలో ఎస్హెచ్ఓలకు సహాయకారిగా ఉండాలని తెలిపారు. వివిధ కేసుల ఫైళ్ల నిర్వహణ, కేసుల దర్యాప్తులకు సంబంధించిన వివరాలను ఒక క్రమ పద్ధతిలో ఉంచాలని పేర్కొన్నారు. నిందితులకు శిక్షలు పడే విషయంలో రైటర్ల పాత్ర కూడా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు రోల్ క్వాలిటీ విధులు నిర్వహించాలన్నారు. ప్రతి దొంగతనం కేసుకు సంబంధించిన నేర స్థలం, రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని జియో ట్యాగింగ్ మ్యాపింగ్ తయారుచేసి సిసిటిఎన్ఎస్ సిస్టంలో అప్లోడ్ చేయాలని సూచించారు. ఇంటరాగేషన్ రిపోర్టర్ రాసిన ప్రతి కేసులో ఇంటరాగేషన్ రిపోర్టును సిసిటిఎన్ఎస్ సిస్టంలో అప్లోడ్ చేయాలన్నారు. కేసులకు సంబంధించిన ప్రతీ డాక్యుమెంట్ ను అప్లోడ్ చేయాలన్నారు. పెండింగ్ కేసులు పరిమిత సంఖ్యకన్నా తక్కువ ఉండేలా ఇన్వెస్టిగేషన్ అధికారులకు సహాయకులుగా వ్యవహరించాలని చెప్పారు. కేసుల వివరాల నమోదులో నాణ్యతప్రమా ణాలను పాటించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలందించవచ్చని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సర్వీస్ పర్టికులర్ ఆన్లైన్ ప్రక్రియ గురించి (హెచ్ఆర్ఎం) హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ సిస్టం ను పోలీస్ స్టేషన్ లో పకడ్బందీగా అమలు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ ఉపేందర్, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు చేరువ

## –పట్టణ టీడీపీ కోఆర్డినేటర్ ముప్పిడి శ్రీధర్

-- 16, 17వ వార్డులలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి 16: వేములవాడ పట్టణంలోని 16, 17వ వార్డుల్లో గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని పార్టీ పట్టణ కో-ఆర్డినేటర్ ముప్పిడి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లిల్లు తిరుగుతూ పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పిడి శ్రీధర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే పేదల బతుకులు బాగుపడ్డాయనని ప్రజలకు తెలిపారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత దివంగత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం, కూడు,గూడు, గుడ్డ అనే నినాదంతో అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా సాహసోపేత నిర్ణయాలతో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మహత్తర ఆశయంతో ఆ మహనీయుడు పెట్టిన తెలుగుదేశం పార్టీని ఆదరించాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమేందర్, నాయకులు రామస్వామి, రమణ యాదవ్, గిన్నె రవి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో "అగ్రియూనిఫెస్ట్"ను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ నరేందర్ సింగ్ తోమర్

న్యూఢిల్లీ, మార్చి 16:భారతదేశం ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశమని, దాని ప్రధాన స్వభావాలలో ఒకటి జనాభా కాగా, రెండవది ఆ జనాభాలో 60 శాతం మంది యువత అని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ అన్నారు.

"ఈ రెండు శక్తుల కలయిక ఎంత గొప్పది అంటే, భారతదేశం ఎటువంటి సవాలునైనా ఎదుర్కోవడమే కాకుండా, మనం ఒకరికొకరు సహకరించుకుంటే ఈ సవాళ్లను జయించగల సంపూర్ణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ -వచ్చే 25 సంవత్సరాల కాలాన్ని అమృత్ మహోత్సవ్ నుంచి అమృత్ కాల్ గా పేరు పెట్టారని, దీనిని సక్రమంగా వినియోగించు కోవడంతో పాటు, మన దేశంలోని యువ జనాభా శక్తిని కూడా వినియోగిస్తే, 2047 వ సంవత్సరానికి మన దేశాన్ని అభివృద్ధి చెందిన భారత దేశంగా చూడవచ్చు" అన్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) సహకారంతో బెంగళూరు అగ్రికల్చరల్ యూనివర్సిటీ నిర్వహించిన 5 రోజుల సాంస్కృతిక కార్యక్రమం 'అగ్రియూనిఫెస్ట్'లో కేంద్ర మంత్రి శ్రీ తోమర్ ఈ విషయం చెప్పారు.

ఈ ఉత్సవం లో 60 రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు / డీమ్డ్ విశ్వవిద్యాలయాలు / కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుండి 2500 మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొని, 5 విభాగాల (సంగీతం, నృత్యం, సాహిత్యం, రంగస్థలం, ఫైన్ ఆర్ట్స్) కింద 18 ఈవెంట్లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. వివిధ భారతీయ సంస్కృతులను అనుసంధానం చేయడం ద్వారా భారతీయ వ్యవసాయాన్ని ఏకీకృతం చేసే లక్ష్యంతో 1999-2000 మధ్యకాలంలో అఖిల భారత అంతర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూత్ ఫెస్టివల్ ను ఐసిఎఆర్ రూపొందించి, ప్రారంభించింది, తద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయాల యువత లో ప్రతిభను పెంపొందించవచ్చు .వారు భారతీయ సాంస్కృతిక వైవిధ్యం తో మమేకం కావచ్చు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ తోమర్ మాట్లాడుతూ, మన జీవితంలోని ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు చదువు ఒక వైపు అయితే, ఒక వ్యక్తి మొత్తంగా అభివృద్ధి చెందినప్పుడు అతను తన కుటుంబం, సమాజం, సంస్థ, రాష్ట్రం , దేశం అభివృద్ధికి మరింత దోహదం చేయగలడు. దేశంలోని ప్రతి పౌరుడి ఆలోచన, దార్శనికత సమగ్రంగా ఉండాలని, అందరం కలిసి తమ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రధాన మంత్రి శ్రీ మోదీ చెపుతుంటారని శ్రీ తోమర్ అన్నారు. నేటి యుగంలో టెక్నాలజీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని , వ్యవసాయంలో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ప్రస్తుత అవసరం అని తోమర్ పేర్కొన్నారు.

అన్ని రంగాల్లో పారదర్శకత తీసుకురావడానికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, ఏళ్ల తరబడి జరగని పనులు కొద్ది రోజుల్లోనే పూర్తవుతాయన్నారు. మన ప్రతి కార్యక్రమంలో సాంకేతిక సహకారం ఉండాలని, దళారులనునిర్మూలించాలన్న ప్రధాన మంత్రి శ్రీ మోదీ

మాటలను గుర్తు చేస్తూ, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని, ఇప్పటివరకు రూ .2.40 లక్షల కోట్లను ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) ద్వారా, మధ్యవర్తులు లేకుండా, కోట్లాది మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో నేరుగా అందించామని, ఇది ఖచ్చితంగా ఆశ్చర్యకరమని శ్రీతోమర్అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ మోదీ చొరవతో, నగదు రహిత లావాదేవీల పరంగా భారత్ ఈరోజు పెద్ద అభివృద్ధి చెందిన దేశాల కంటే చాలా ముందుందని, , గత ఏడెనిమిదేళ్లలో ఈ అద్భుతం జరిగిందని అన్నారు.

భారతదేశంలో విభిన్న భాషలు, విభిన్న ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయని, అయినప్పటికీ అస్టాక్ నుండి కటక్ వరకు, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, భారతీయ సంస్కృతి ఆత్మ ఒకటేనని శ్రీ తోమర్ అన్నారు. వివిధ ప్రాంతాల్లో అగ్రియూనిఫెస్ట్ వంటి కార్యక్రమాల ద్వారా వివిధ రంగాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి దేశ సాంస్కృతిక ఐక్యతను చాటిచెప్పాలన్నారు. ఐక్యత సమైక్యతగా మారి, బలంగా ఉన్నప్పుడు భారతదేశ బలం పెరుగుతుందని, ఈ బలం పెరుగుతూ ఉన్నప్పుడే మనం ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ దార్శనికతను సాకారం చేయడంలో విజయం సాధిస్తామని శ్రీ తోమర్ చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ మోదీ యువ ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు "ఖేలో ఇండియా" అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇది దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోందని

శ్రీ తోమర్ తెలిపారు. క్రీడల ప్రోత్సాహంతో ఏ క్రీడనైనా ఏడాది పొడవునా నేర్చుకోవడం ద్వారా మన యువ క్రీడాకారులు ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ఎన్నో బంగారు పతకాలు సాధిస్తున్నారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ కృషి ఫలితంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పరిపాలన సహా ప్రతి రంగంలోనూ దేశం తన ప్రావీణ్యాన్ని స్థాపించడంలో విజయం సాధించింది, దీని వల్ల యావత్ ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ఠ పెరిగింది.

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శుశ్రీశోభ కరంద్లాజే, కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బి.సి.పాటిల్, ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఎడ్యుకేషన్) డాక్టర్ ఆర్.సి.అగర్వాల్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ సురే?ష, ఇతర అధికారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ వైర్లు తొలగింపు



రాజన్న సిరిసిల్ల, మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడలో విలీనమైన రుద్రవరం గ్రామంలోప్రమాదకరంగా ఇండ్లపై నుంచి ఉన్న హైటెన్షన్ వైర్లను సర్పంచ్ ఊరడి రాంరెడ్డి ఆధ్వర్యంలో తొలగించి, పక్కకు అమర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు,వార్డ్ సభ్యులు బెజుగం మహేష్, తునికి నర్సయ్య, తునికి కనుకరాజు, కట్ట లావణ్య తిరుపతి,సెస్ ప్రతినిధి కత్తి కనుకయ్య, బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య, పాక్స్ డైరెక్టర్ కట్ట ఎల్లయ్య, మెడికల్ రాజిరెడ్డి, గుండెల్లి రాజు, పార్వతి సాయిలు, తాడెం మల్లయ్య, సెస్ ఏఈ, లైన్ మెన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు



ఖమ్మం,మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రశాంతంగా జరుగుచున్నట్లు అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు.

జిల్లాలో గురువారం 13,680 మంది జనరల్ విద్యార్థులకు గాను 13,240 (96.78%) మంది విద్యార్థులు హాజరు, 440 (3.22%) మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 2,091 మంది ఓకేషనల్ విద్యార్థులకు గాను 1,962 (93.83%) మంది విద్యార్థులు హాజరు, 129 (6.17%)మంది విద్యార్థులు గైర్హాజరు అయినారని, మొత్తంగా 15,771 మంది విద్యార్థులకు గాను 15,202 (96.39%) మంది హాజరై పరీక్షలు వ్రాయగా, 569 (3.61%) మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీసు కేసులు నమోదుకానట్లు ఆయన అన్నారు. అంతకుముందు ఉదయం అదనపు కలెక్టర్ ఇల్లందు క్రాస్ రోడ్, ఎస్ఆర్ఎబిజీఎన్ఆర్ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పరీక్షా నిర్వహణ సరళిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పరీక్షా గదుల్లో తిరుగుతూ, పరీక్షా నిర్వహణ తీరుని నిశితంగా గమనించారు. త్రాగునీరు, టాయిలెట్స్, గదుల్లో ఫర్నీచర్, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాలన్నీ లీక్ పై సిబిఐ చే విచారణ జరిపించాలి

## – నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గుజ్జ సత్యనీ

హైదరాబాద్ మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాలన్నీ లీక్ పై సిబిఐ చే విచారణ జరిపించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం డిమాండ్ చేసారు.- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులందరినీ రద్దు చేయాల్సిందేనని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము రాకముందు 2014 లో 1,91,000 ఖాళీలు ఉండగా వాటిని భర్తీ చేయక పోగ గడచినా 8 సంవత్సరాలకు గాను 66 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి వాటినీ భర్తీ చేయవలసి వస్తుందన్న దురుద్దేశం తో పేపర్ లీకేజ్లకు అవకాశం ఇచ్చి ఏమి తెలువనట్టు ప్రభుత్వం నంగనాచి ల వ్యవహరిస్తుందని గుజ్జ సత్యం ఆరోపించారు. గతంలో సింగరేణి పరీక్షా పత్రాల లీకేజీ పై న్యాయ విచారణ జరపాల్సిందే నన్నారు. ఉద్యోగాలివ్వలేక...ఇంత దారుణాలకు ఒడిగడతారా? అని ప్రశ్నించారు. గతేడాది నిర్వహించిన గ్రూప్-1 పరీక్షా పత్రం సైతం లీక్ అయ్యిందన్నారు. టీఎస్పీఎస్సీ పెద్దల పాత్ర లేనిదే ఇలాంటి ఘటన జరగడం అంత సులువు కాదని అన్నారు. ప్రభుత్వ హయాంలో హయాంలో జరిగిన పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాలన్నీ లీకేజీ అయ్యాయనే అనుమానం కలుగుతోందన్నారు. ఇట్టి విషయమై గవర్నర్ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగాలకున్న డిమాండ్ రీత్యా ఎలాగైనా పోటీ పరీక్షల్లో తమకు అనుకూలురైన వాళ్లు నెగ్గాలన్న తాపత్రయంతో చేసే తప్పిదాలతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను ఫణంగా పెట్టడం క్షమించరాని నేరమన్నారు.

# ఈదులలింగంపేట గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

## -డాక్టర్ గోలి మోహన్

## -మహా లింగేశ్వర స్వామి మహోత్సవంకు హాజరైన గోలి మోహన్



రాజన్న సిరిసిల్ల, మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలం ఈదులలింగంపేట గ్రామంలో గురువారం జరిగిన మహా లింగేశ్వర స్వామి మహోత్సవానికి డాక్టర్ గోలి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు మహిళలు డాక్టర్ గోలి మోహన్ ని సాధనంగా గ్రామంలోనికి ఆహ్వానించారు. అనంతరం గ్రామప్రజలు డాక్టర్ గోలి మోహన్ ని డప్పులతో ఊరేగింపుగా శివాలయంలోనికి తీసుకెళ్లగా, గోలి మోహన్ స్వామివారికిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని హైస్కూల్ లో పిల్లలకు కుర్చీలు, బెంచీలు లేవని గోలి మోహన్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో లక్ష రూపాయల ఫర్నిచర్ ను గోలి మోహన్ స్కూల్ కి విరాళంగా అందించారు. అనంతరం డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలాఅందుబాటులో ఉంటానని, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. గ్రామంలో చదువుకున్న యువతకి ఉపాధి, ఉన్నతమైన చదువులకి విదేశాలకు వెళ్లడానికి సహకారాలు అందిస్తానని సూచించారు. రాబోయే రోజుల్లో ఈదులలింగంపేట గ్రామాన్ని అభివృద్ధితోపాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాసాకారాలు అందిస్తానని తెలిపారు. తదనంతరం గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ గోలి మోహన్ ని శాలువాతో సత్కరించారు.

# వచ్చే జనవరి నుంచి పెన్షన్ను రూ. 3వేలకు పెంచుతాం

## -ఏపీ అసెంబ్లీ వేదికగా సీఎం వైఎస్ జగన్ కీలక ప్రకటన

అమరావతి మార్చ్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వచ్చే జనవరి నుంచి రూ. 3వేలకు పెన్షన్ పెంచుతామని కీలక ప్రకటన చేశారు. పెంపు తర్వాతే ఎన్నికలకు వెళ్తానని జగన్ తేల్చిచెప్పారు. గవర్నర్ ప్రసంగంకు సమాధానం ఇస్తూ అసెంబ్లీలో సీఎం జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ ఏం చేసింది..? ఏం చేయబోతోంది..? అనే విషయాలను నిశితంగా వివరించారు. గత ప్రభుత్వంలో 39 లక్షల మందికి మాత్రమే.. అది కూడా కేవలం రూ. 1000 పెన్షన్ అందేదని.. తమ హయాంలో 65 లక్షల మందికి రూ. 2750 చొప్పున అందిస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా జగన్ చెప్పుకొచ్చారు. ఏపీలో మాదిరిగా పెన్షన్, రేషన్ అందిస్తున్న విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని సీఎం స్పష్టం చేశారు. అంతేకాదు.. రేషన్ కార్డులు కోటి 46 లక్షలకు పెంచామని.. ప్రజలకు రేషన్ డోర్ డెలివరీ చేస్తున్నామని తెలిపారు.

### మా ప్రభుత్వం చేసింది ఇదీ..!

ఎన్నికల హామీలను మరిచిపోవడం గత ప్రభుత్వానికి అలవాటేనని విమర్శలు గుప్పించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 80 శాతం నెరవేర్చామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన 45 నెలల్లో 98 శాతం హామీలు పూర్తి చేసిన ప్రభుత్వం వైసీపీ అని అసెంబ్లీలో ఆయన చెప్పుకొచ్చారు. 45 పాలనలో మార్పు వచ్చిందని.. జగన్ మార్క్ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మానిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి దానిని అమలు చేయటంలో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. 'రాజకీయాల్లో విశ్వసనీయతను పెంచి గొప్ప మార్పును తీసుకువచ్చాం. కులమత రాజకీయాలు , వర్గాలు చూడ కుండా సంక్షేమ పథకాలు అందించాం. నాలుగో ఏడాది వరుసగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం. అందరూ నా వాళ్లే అన్న నిర్ణయంతో పాలన అందిస్తున్నాం. ఎప్పటికప్పుడు అభివృద్ధి పథంలోకి వెళ్లేలా పాలన జరుగుతోంది. 1.97 లక్షల కోట్లు డీబీటీ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా బటన్ నొక్కి బదిలీ చేశాం. గతంలో బడ్జెట్లు ఎవరికీ అర్థం కాని రీతిలో ఉండేవి, ప్రజలకు ఏం మేలు జరిగిందన్న సమాధానం దొరికేది కాదు. ఇప్పుడు ఇంటింటికీ, మనిషి మనిషికి, గడపగడపకూ వివరాలు అందించగలుగుతున్నాం. పాలన వికంద్రీకరించి 26 జిల్లాలు చేశాం, పౌర సేవలూ సులభంగా అందుతున్నాయి. 76 రెవెన్యూ డివిజన్లు రాష్ట్రంలో ఏర్పాటు చేయగలిగాం. 15004 గ్రామవార్డు సచివాలయాల ద్వారా 600 పౌరసేవలు ప్రజలకు అందించగలుగుతున్నాం' అని జగన్ చెప్పుకొచ్చారు.

### గొప్ప విప్లవం..!

'ప్రభుత్వం అందించే పౌరసేవల్లో ఈ నిర్ణయం గొప్ప విప్లవం. ఏపీలో కొత్తగా వైద్య కళాశాలలు నిర్మిస్తున్నాం. వ్యవసాయ ఉచిత విద్యుత్ కోసం 2.49 రూపాయల యూనిట్ చొప్పున 7 వేల మెగావాట్లు విద్యుత్ అందిస్తున్నాం. విశాఖ సమ్మిట్తో పాటు దావోస్లో చేసుకున్న ఒప్పందాల మేరకు 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. దేశంలోనే అత్యధిక వృద్ధి రేటు సాధించిన రాష్ట్రం ఏపీ ఒక్కటే. సుపరిపాలన కారణంగానే ఇదంతా సాధించగలిగాం. గ్రామం నుంచి రాష్ట్ర రాజధాని వరకూ 45 నెలలో జగన్ మార్కు మార్పు కనిపిస్తుంది' అని జగన్ తెలిపారు.

# ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలి

## -శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్



రాజన్న సిరిసిల్ల, మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఏ.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో ఫ్యామిలీ గ్లోరీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేష్ మాట్లాడుతూ తమ పిల్లలు ఉన్నత స్థాయిని చేరుకోవడం కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలను అనుభవిస్తున్నారని, వారు అనుకున్నది సాధించడం కోసం ప్రతి విద్యార్థి నిరంతరం క్రమశిక్షణ కృషి పట్టుదల అంకిత భావంతో విద్యను అభ్యసించి, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలు పునిచ్చారు. తల్లిదండ్రులను, గురువులను పెద్దలను గౌరవించిన ప్రతి ఒక్క విద్యార్థి సమాజంలో ఉన్నతమైన శక్తిగా తీర్చిదిద్దబడుతాడని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలలో నైతికత మానవీయత విలువలు అభివృద్ధి చెందుతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీన్ గాజుల గణేష్ సి ఇంచార్జ్ రవీం దత్ , పి ఈ టి శ్రీధర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## -683 మందికి ఉచిత వైద్య సేవలు అందించిన డాక్టర్ చెన్నమనేని వికాస్- దీప

ఖమ్మం,మార్చి 16: (నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గురువారం ప్రతిమా ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాస్ - డాక్టర్ దీప ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'డాక్టర్ దావకాన మీ దర్వాజా' అనే కార్యక్రమం ద్వారా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి అలవాట్లు, మంచి ఆలోచనలు, మంచి ఆహారం చాలా ముఖ్యం అన్నారు.పల్లెలలో చాల మంది మద్యపానం, దుమపానం, అంబార్ వంటి చెడు అలవాట్ల వల్ల క్యాన్సర్ భారిన పడుతున్నరన్నారని అన్నారు. పల్లెలలో ఇలాంటి అలవాట్ల నుండి దూరంగా ఉండాలని సూచించారు.అందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమౌతుందని, కరోనా వంటి విపత్కర సమయంలో రైతులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టిన రైతన్నలకు అండగా ప్రతిమ ఫౌండేషన్ నిలుస్తుందని, ఇది వరకే కొనరావుపేట మండల కేంద్రంలో 2 ఉచిత అంబులెన్స్ లు ఇవ్వడం జరిగింది అన్నారు. ఇదే కాకుండా మహిళ సాధికారత కొరకై ప్రతిమ ఫౌండేషన్ పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వార కుట్టు మిషన్లు, స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. యువత కోసం ప్రతిమ ఫౌండేషన్ ద్వారా నైపణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించడం జరిగింది అన్నారు. ఈ క్యాంపులో 683 మంది ఓపి చూడగా సాధారణ జబ్బులు, రక్త పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష (మమ్మోగ్రాఫి ), గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, ఎక్సరే పరీక్షలు ఉచితంగా నిర్వహించి 342 మందికి పలు రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య రథం ద్వారా అందించడం జరిగిందని అన్నారు. తదుపరి వైద్య పరీక్షల కోసం 55 మందిని ప్రతిమ ఆసుపత్రికి




రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం డాక్టర్ చెన్నమనేని వికాస్ - డాక్టర్ దీప మామిడిపల్లి గ్రామంలోని మహిళలకు, యువతులకు, పాఠశాల విద్యార్థినులకు ఉచిత సానిటరీ ప్యాడ్స్ మూడు నెలలకు సరిపడ అందజేశారు.అనంతరం ధర్మారం గ్రామానికి చెందిన పొట్లపల్లి అశ్రిత అను నిరుపేద విద్యార్థిని బిటెక్ 3వ సంవత్సరం విద్యకై (అకాడమిక్ ఫీజు) ఆర్థిక సహాయం కావాలని డా. చెన్నమనేని వికాస్ గారిని అడగగా, సానుకూలంగా స్పందించి నిరుపేదలైన విద్యార్థులకి ఉన్నత విద్య అభ్యసించడం కొసం ప్రతిమ ఫౌండేషన్ ద్వారా 25,000 ఆర్థిక సహాయం పొట్లపల్లి అశ్రితకి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కుల భారతి - నర్సయ్య, ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజి సర్పంచ్ లక్ష్మణ్, గ్రామ పెద్దలు పురుషోత్తం రావు, అశోక్ రావు, కృష్ణ స్వామి, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, గ్రామ యువకులు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ సంవత్సరం 3వేల కోట్ల రూపాయల విలువైన 22వేల ఉద్యోగ ప్లేస్మెంట్స్ను అధిగమించిన అప్గ్రాడ్

హైదరాబాద్, మార్చి 16: ఆసియాలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ అభ్యాస , నైపుణ్య, వర్క్ఫోర్స్ డెవలప్మెంట్ కంపెనీ , అప్గ్రాడ్ ఈ సంవత్సరాన్ని 22వేల కు పైగా ప్లేస్మెంట్స్తో పూర్తి చేసింది. వీరిలో మొదటిసారిగా ఉద్యోగాలలో చేరిన వారి దగ్గర నుంచి వర్కింగ్ ప్రొఫెషనల్స్ వరకూ ఉన్నారు.

అత్యంత శక్తివంతమైన, స్టాకబల్ అభ్యాస వ్యవస్థను అప్గ్రాడ్ నిర్మించింది. ఇది అధిక ఇయర్ ఆన్ ఇయర్ కెరీర్ ఫలితాలను రికార్డు చేయడంతో పాటుగా ఫార్మల్ అభ్యాసం, క్యాంపస్ తరగతులు, స్వల్పకాలిక కోర్సులు, బూట్క్యాంప్లు మరియు ట్రాన్స్ఫర్మేషనల్ అభ్యాసంలో లోతైన అభ్యాస అనుభవాలు, మెంటార్షిప్ సదుపాయాలతో వైవిధ్యమైన సంస్థగా ఉద్భవించింది.

ఇటీవల ముగిసిన ప్లేస్మెంట్స్లో సంవత్సరానికి కనీసం ఆరు లక్షల రూపాయల నుంచి 25 లక్షల రూపాయల వరకూ ప్యాకేజీలను పొందారు. అత్యధికంగా 2.5 కోట్ల రూపాయల ప్యాకేజీని పొందిన వారు కూడా వీరిలో ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.